01ATP06F_01ATP06F.qxd 06-06-2024 PM 10:39 Page 1

అనంతపురం/శ్రీ సత్యసాయి
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
శుక్రవారం 07 జూన్ 2024 పేజీలు : 04

# వైసీపీ ఎమ్మెల్యేలు, ఎంపిలను మార్చినా దక్కని ఫలితం


ఉషాశ్రీ చరణ్


మాలగుండ్ల శంకర్‌నారాయణ


తలారి రంగయ్య

**అనంతపురం, జూన్ 6 ప్రభాతవార్త బ్యూరో**


వైఎస్ఆర్‌సిపిలో ట్రబుల్ షూటర్‌గా పేరొందిన మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, జిల్లా ఇన్‌చార్జ్‌గా ఉంటూ అభ్యర్థుల ఎంపికలో కీలకంగా వ్యవహరించి ఎమ్మెల్యేలను, ఎంపిలను మార్చిన ఎన్నికల్లో వారి ప్రయోగం ఫలించలేదు. మాజీ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ప్రత్యేకంగా చేసిన ప్రయోగం వికటించింది. సిట్టింగ్ ఎమ్మెల్యేలు, సిట్టింగ్ ఎంపిలను మార్చి కొత్తవారిని పెడితే ప్రభుత్వంపైన ఎమ్మెల్యేలపైన ఉన్న వ్యతిరేకత తగ్గుతుందని సరికొత్త చర్యలకు శ్రీకారం చుట్టారు. అయినా ఓటర్లు టిడిపి అభ్యర్థుల వైపే మొగ్గు చూపడంతో వైసీపీ అభ్యర్థులు దారుణంగా ఓడిపోయారు. ఉమ్మడి అనంతపురం జిల్లాలో ఇటీవల జరిగిన ఎన్నికల్లో 14 శాసనసభ స్థానాల్లో సగానికి సగం ఏడు స్థానాల్లో మార్పులు చేశారు. ఇద్దరు ఎంపిలను కూడా మార్చేశారు. నలుగురు సిట్టింగ్ ఎమ్మెల్యేలను పూర్తిగా పక్కన పెట్టి ఇతరులకు అవకాశం ఇచ్చారు. ఈ విధంగా మాజీ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా ప్రయత్నించినప్పటికీ ప్రజల్లో, ఉద్యోగుల్లోఉన్న వ్యతిరేకతతో తిరుగులేని విధంగా దెబ్బతినాల్సి వచ్చింది. ఉమ్మడి అనంతపురం జిల్లాలో కళ్యాణదుర్గం ఎమ్మెల్యేగా ఉన్న ఉషశ్రీ చరణ్‌ను, పెనుకొండ శాసన సభ టికెట్టు ఇచ్చారు. పెనుకొండ ఎమ్మెల్యేగా ఉన్న మాలగుండ్ల శంకర్‌నారాయణకు అతనికి ఇష్టం లేకపోయినా అనంతపురం లోక్ సభ టికెట్టు ఇచ్చారు. అనంతపురం ఎంపిగా ఉన్న తలారిరంగయ్యకు కళ్యాణదుర్గం అసెంబ్లీ టికెట్ ఇచ్చారు. హిందూపురం నియోజకవర్గ ఇన్‌చార్జ్‌గా ఉన్న ఎమ్మెల్సీ ఇక్బాల్‌ను పక్కన పెట్టి కురుబ దీపికకు ఎన్నికల్లో అవకాశం ఇచ్చారు. హిందూపురం ఎంపిగా ఉన్న గోరంట్ల మాధవ్‌ను పక్కన పెట్టి వాల్మీకి సామాజిక వర్గానికి చెందిన బళ్లారి మాజీ ఎంపి శాంతాకు అవకాశం ఇచ్చారు. కురుబలు, బోయలకు ప్రాధాన్యత ఇచ్చి టికెట్లు కూడా ఇచ్చారు. అయినప్పటికీ వైసీపీ ప్రభుత్వంపై ఉన్న వ్యతిరేకత తెలుగు దేశంకు అనుకూలంగా పెద్ద ఎత్తున పవనాలు వీచాయి. ఇదే విధంగా రెండు ఎస్సీ నియోజకవర్గాల్లోకూడా అభ్యర్థులను మార్చి కొత్తవారికి అవకాశం ఇచ్చారు. శింగనమల ఎమ్మెల్యేగా ఉన్న జొన్నలగడ్డ పద్మావతిని పక్కన పెట్టి టిప్పర్ డ్రైవర్ వీరాంజినేయులుకు వైసీపీ అవకాశం ఇచ్చారు. మడకశిర ఎస్సీ నియోజకవర్గంలో సిట్టింగ్ ఎమ్మెల్యే తిప్పేస్వామిని పక్కన పెట్టి ఉపాధిహామీ కూలీగా ఉన్న ఈరలక్కప్పకు అవకాశం ఇచ్చారు. ఈ విధంగా అభ్యర్థుల ఎంపికలో మార్పులు చేర్పులు చేసి ప్రయోగాలు చేసినా చివరికి ఫలితం దక్కలేదు. కర్ణుడి చావుకు సవాలక్ష కారణాలు అన్నట్లు వైసీపీ ప్రభుత్వం ఓటమికి ఎన్నో కారణాలు కనిపిస్తున్నాయి. ప్రధానంగా వైసీపీ ప్రభుత్వాన్ని గద్దెదించాలన్న లక్ష్యంతో ఓటర్లు ముందుకు అడుగులు వేసినట్లు కనిపిస్తోంది. ప్రభుత్వ ఉద్యోగుల్లో వైసీపీ ప్రభుత్వంపై ఉన్న వ్యతిరేకత ఎక్కువగా కనిపించింది. టిడిపి ప్రకటించిన ఎన్నికల మేనిఫెస్టో, సూపర్ సిక్స్ పథకాలు జనంలోకి వెళ్లాయి. తటస్థ ఓటర్లు మేనిఫెస్టో పథకాలకు ఆశపడి, వైసీపీ అభ్యర్థులను దెబ్బతీశారన్న అభిప్రాయం ఉంది. నిరుద్యోగ యువతీ యువకులు తమకు ఉద్యోగాలు రావడం లేదని సాఫ్ట్ వేర్ కంపెనీలు నెలకొల్పడం లేదని తదితర కారణాలతో టిడిపివైపు మొగ్గు చూపారు. పట్టణ ప్రాంతాల్లో ఉన్న వ్యాపారులు, వివిధ సామాజిక వర్గాలు టిడిపి కూటమి వైపు మొగ్గు చూపినట్లు తెలుస్తోంది. ఈ విధంగా టిడిపి, జనసేన, బిజెపి కూటమి అభ్యర్థులు భారీ మెజార్టీతో గెలిచిన నేపథ్యంలో ఈ సైలెంట్ వేవ్ ఎక్కడి నుంచి వచ్చిందని అందరిలో ఆశ్చర్యం వ్యక్తం అవుతోంది. ఎన్నికల ఫలితాలను గుణపాఠంగా తీసుకుని వైసీపీ పార్టీని ప్రక్షాళన దిశగా ముందుకెళ్లాలని పార్టీలో అసంతృప్తి, నిరాశ, నిస్పృహల్లో ఉ న్న వైసీపీ నాయకులు, కార్యకర్తలను పార్టీ అధినేత జగన్‌మోహన్‌రెడ్డి, ఇతర ముఖ్యులు చేయూతనివ్వాల్సి న అవసరం ఎంతైనా ఉంది. టిడిపి అధినేత చంద్రబాబునాయుడు నేతృత్వంలో ఏర్పడే కొత్త ప్రభుత్వాన్ని ఒకవైపు

**- వైసీపీ శ్రేణుల్లో నిరుత్సాహం**

స్వాగతిస్తూ జనం సమస్యలను టిడిపి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు వైసీపీ నాయకులు, కార్యకర్తలు రాబోయే రోజుల్లో తగిన రీతిలో స్పందించాల్సి న అవసరం ఎంతైనా ఉంది.

# లెక్కలు తారుమారై..! ఆధిక్యం చేజారి..!

**- ఓటమిపై అంతర్మథనంలో వైకాపా నేతలు - కూటమి 55% తెదేపా 41.61%**




**తాడిపత్రి, జూన్ 6, ప్రభాతవార్త**

సార్వత్రిక ఎన్నికల ఫలితాల తర్వాత తామనుకున్న లెక్కలు తారుమారై ఆధిక్యత చేజారిందని వైకాపా నేతలు అంతర్మథనంలో పడిపోయారు. గ్రామాల వారీగా ఓట్ల ఆధిక్యత వివరాలు, దెబ్బతిన్నచోట లోటుపాట్లు వెతుక్కుంటున్నారు. మండలాల్లో ఈ ఎన్నికల్లో మెజారిటీ తగ్గిపోవడంతో ఆ పార్టీ నేతలు ఆవేదన చెందుతున్నారు. బూత్‌ల వారీగా లెక్కలేసుకుంటూ నీళ్ల నములుకుంటున్నారు. కేతిరెడ్డి పెద్దారెడ్డి గత ఎన్నికలో సాధించిన 7 వేల పైచిలుకు మెజారిటీని పక్కకు నెట్టి మరో 27,731 ఓట్ల మెజారిటీని సాధించడం వైకాపా నేతలు జీర్ణించుకోలేక పోతున్నారు. ఇంత ఘోరంగా ఓటమి చవిచూసిన కేతిరెడ్డి పెద్దారెడ్డిపై ఆ పార్టీ నేతలే సానుభూతి చూపుతున్నారు. మండలాల వారీగా ఎన్నికల ఫలితాలను విశ్లేషించుకుంటూ ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు మనోవేదనకు గురవుతున్నారు.

**కూటమి 55%..వైకాపా 41.61%**

నియోజకవర్గంలో ఎన్నికల ఫలితాలను మండలాల వారీగా విశ్లేషిస్తే వైకాపా ఏ మండలం కనీస మెజారిటీని ఇవ్వలేకపోయింది. తాడిపత్రి పట్టణం తెదేపాకు అత్యధికంగా 13,009 ఓట్ల మోజారిటీని ఇవ్వగా పెద్దవడుగూరు మండలం అత్యల్పంగా 455 ఓట్ల మెజారిటీనివ్వడం గమనార్హం. తాడిపత్రి పట్టణ పరిధిలో 66,844 ఓట్లు పోలవగా జేసీ అస్మిత్‌రెడ్డికి 38,438 ఓట్లు, కేతిరెడ్డి పెద్దారెడ్డికి 25,429 ఓట్లు పోలవడంతో అస్మిత్‌రెడ్డికి 13,009 ఓట్ల మెజారిటీ వచ్చింది. తాడిపత్రి రూరల్ మండలంలో 42,868 ఓట్లు పోలవగా తెదేపాకు 23,392 ఓట్లు, వైకాపాకు 17,351 ఓట్లు పోలై తెదేపాకు 6,041 ఓట్ల మెజారిటీవచ్చింది. యాడికి మండలంలో 37,881 ఓట్లు పోలవగా కూటమికి 20,115 ఓట్లు, వైకాపాకు 16,318 ఓట్లు రావడంతో కూటమికి 3,797 ఓట్ల మెజారిటీ దక్కింది. పెద్దపప్పూరు మండలంలో 25,409 ఓట్లు పోలవగా తెదేపాకు 14,155 ఓట్లు, వైకాపాకు 10,389 ఓట్లు దక్కడంతో తెదేపాకు 3,766 ఓట్ల ఆధిక్యత తెదేపాకు దక్కింది. పెద్దవడుగూరు మండలంలో 33,699 ఓట్లు పోలవగా జేసీ అస్మిత్‌రెడ్డికి 16,213 ఓట్లు, పెద్దారెడ్డికి 15,758 ఓట్లు


ఓటేయడానికి వరుస కట్టిన ఓటర్లు (ఫైల్ ఫోటో)

రావడంతో జేసీకి 455 ఓట్ల ఆధిక్యత లభించింది. 2,604 పోస్టల్, దివ్యాంగులు, సర్వీసు ఓట్లలో 1,442 ఓట్లు అస్మిత్‌రెడ్డికి, 779 ఓట్లు పెద్దారెడ్డికి దక్కాయి. ఈ లెక్కన మొత్తం పోలైన 2,06,701 ఓట్లలో కూటమికి 1,13,755(55%) ఓట్లు, వైకాపాకు 86,024(41.61%) ఓట్లు దక్కాయి.

**16 విడతల ఎన్నికల్లో జేసీ అస్మిత్‌రెడ్డిదే పైచేయి..!**

తాడిపత్రి నియోజకవర్గం ఏర్పడినప్పటి(1952) నుంచి ఇప్పటి(2024) వరకు 16 సార్లు జరిగిన ఎన్నికల్లో జేసీ అస్మిత్‌రెడ్డిదే (27,731) అత్యధిక మెజారిటీ కావడం విశేషం. గతంలో అత్యధిక మెజారిటీ సాధించిన ఎమ్మెల్యేల్లో జేసీ దివాకర్‌రెడ్డి కాంగ్రెస్ తరపున 1994లో పేరం నాగిరెడ్డిపై పోటీచేసి 23,227 ఓట్ల ఆధిక్యతను సాధించగా 2014లో జేసీ ప్రభాకర్ రెడ్డి తెదేపా తరపున పోటీచేసి వైకాపా అభ్యర్థి వీఆర్ రామిరెడ్డిపై 21,772 ఓట్ల మెజారిటీని సాధించారు. 1952లో చల్లా సుబ్బరాయుడు కిసాన్ మజ్దూర్ ప్రజా పార్టీ తరపున పోటీచేసి కాంగ్రెస్ అభ్యర్థి జేసీ నాగిరెడ్డిపై 1,421 ఓట్ల ఆధిక్యతను సాధించారు. 1957లో చల్లా సుబ్బరాయుడు కాంగ్రెస్ తరపున పోటీచేసి స్వతంత్ర అభ్యర్థి వీకే ఓబిరెడ్డిపై 6,331 ఓట్ల ఆధిక్యతను సాధించారు. 1962లో చీమలవాగుపల్లి కులశేఖర్ రెడ్డి స్వతంత్ర అభ్యర్థిగా నిలబడి కాంగ్రెస్ అభ్యర్థి చల్లా సుబ్బరాయుడిపై 5,709 ఓట్ల ఆధిక్యతను సాధించారు. 1967లో చల్లా సుబ్బరాయుడు కాంగ్రెస్ తరపున పోటీచేసి స్వతంత్ర అభ్యర్థి వీకే ఓబిరెడ్డిపై 3,773 ఓట్ల ఆధిక్యతను పొందారు.1972లో కాంగ్రెస్ తరపున బరిలో నిలిచిన చల్లా సుబ్బరాయుడు స్వతంత్ర అభ్యర్థి ముచ్చాల కేశవరెడ్డిపై 7,911 ఓట్ల ఆధిక్యతను, 1978లో దుద్దేకుంట వెంకటరెడ్డి కాంగ్రెస్ తరపున పోటీచేసి జనతా పార్టీ అభ్యర్థి ముచ్చాల కేశరెడ్డిపై 5,513 ఓట్ల ఆధిక్యతను సాధించారు. తెదేపా ఆవిర్భావంతో 1983లో తెదేపా తరపున పోటీచేసిన ముచ్చాల కేశవరెడ్డి స్వతంత్ర అభ్యర్థి జేసీ దివాకర్‌రెడ్డిపై 11,122 ఓట్ల ఆధిక్యతను సాధించారు.

1985లో వచ్చిన మధ్యంతర ఎన్నికల్లో కాంగ్రెస్ టికెట్ పొందిన జేసీ దివాకర్‌రెడ్డి అప్పటి తెదేపా అభ్యర్థి బి.రామచంద్రారెడ్డిపై 11,484 ఓట్ల మెజారిటీని సాధించారు.1989, 1994, 1999లలో జరిగిన వరుస ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిగా బరిలో దిగిన జేసీ దివాకర్‌రెడ్డి తెదేపా అభ్యర్థి పేరం నాగిరెడ్డిపై వరుసగా 1,219 ఓట్లు, 23,227 ఓట్లు,4,043 ఓట్ల వంతున ఆధిక్యతను సాధించారు. 2004లో కాంగ్రెస్ తరపున నిలిచిన జేసీ దివాకర్‌రెడ్డి తెదేపా అభ్యర్థి కేతిరెడ్డి సూర్యప్రతాప్‌రెడ్డిపై 7,877 ఓట్ల ఆధిక్యతతో నెగ్గారు. 2009లో కాంగ్రెస్ తరపున పోటీచేసి జేసీ దివాకర్‌రెడ్డి తిరిగి తెదేపా అభ్యర్థి పేరం నాగిరెడ్డిపై 6,955 ఓట్ల మెజారిటితో నెగ్గారు. 2014లో కాంగ్రెస్ కనుమరుగవడంతో కొత్తగా పుట్టుకొచ్చిన వైకాపా తరపున నిల్చున్న వీఆర్ రామిరెడ్డిపై తెదేపా అభ్యర్థిగా పోటీచేసిన జేసీ ప్రభాకర్‌రెడ్డి 21,772 ఓట్ల ఆధిక్యతను సాధించారు. 2019లో తెదేపా అభ్యర్థిగా బరిలో నిలిచిన జేసీ అస్మిత్‌రెడ్డిపై వైకాపా అభ్యర్థి కేతిరెడ్డి పెద్దారెడ్డి 7,577 ఓట్ల మెజారిటీని సాధించారు. ఈ ఇద్దరు 2024లోనూ అదే పార్టీల అభ్యర్థులుగా బరిలోకి దిగడంతో వైకాపా అభ్యర్థి పెద్దారెడ్డిపై తెదేపా అభ్యర్థి జేసీ అస్మిత్‌రెడ్డి 27,731 ఓట్ల అత్యధిక మెజారిటీని సాధించడం గమనార్హం. ఈ లెక్కన పై 16 విడతల ఎన్నికల్లో అస్మిత్‌రెడ్డిదే అత్యధిక మెజారిటీ కావడం విశేషం. తాడిపత్రి శాసనసభ స్థానానికి వ్యక్తుల పరంగా చూస్తే జేసీ అస్మిత్‌రెడ్డి 8వ వారు కావడం గమనార్హం.

# టీచర్ల అక్రమ బదిలీలు రద్దు...!

**- ఉత్తర్వులు జారీ చేసిన విద్యాశాఖ కమీషనర్ - బయటకు చెప్పుకోలేక లోలోపలే కృంగిపోతున్న బాధిత టీచర్లు**

**అనంతపురం న్యూటౌన్, జూన్ 6 ప్రభాతవార్త**

ఎన్నికల ముందు జరిగిన టీచర్ల అక్రమ బదిలీలను రద్దు చేస్తూ రాష్ట్ర విద్యాశాఖ కమీషనర్ గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. బదిలీ ఉత్తర్వులను రూ.లక్షలు ఖర్చు చేసి తెచ్చుకున్నప్పటికీ ఆ ఉత్తర్వులు అమలు కాకపోవడంతో ఏమి చేయాలో తెలియక బాధిత టీచర్లు లోలోపలే కృంగిపోతున్నారు. ఇటీవల ఎన్నికల ముందు విద్యాశాఖలో టీచర్ల అక్రమ బదిలీలు జరిగాయి. అందులో ఉమ్మడి అనంతపురం జిల్లాలో దాదాపు 200 మంది, రాష్ట్ర వ్యాప్తంగా 1400 మంది టీచర్లు ఉన్నారు. ఈ అక్రమ బదిలీల్లో జిల్లాకు చెందిన ఓ టీచర్ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ముందుగానే రాష్ట్ర విద్యాశాఖ కార్యాలయంలోని ఓ ఉన్నతాధికారిగా ఒప్పందం కుదుర్చుకొని అక్రమ వసూళ్లకు తెర లేపినట్లు పలువురు బాధిత టీచర్లు ఆరోపిస్తున్నారు. అక్రమ బదిలీలు కోసం ఒకొక్క టీచర్ నుంచి రూ.1 లక్ష నుంచి 5 లక్షల వరకు అక్రమంగా వసూళ్లు చేసి బదిలీ ఉత్తర్వులు ఇప్పించారని పలువురు బాధిత టీచర్లు ఆరోపిస్తున్నారు. అక్రమ వసూళ్లలో సగానికి పైగా ఆ టీచర్ సంఘం రాష్ట్ర అధ్యక్షులే తన జేబులోకి వేసుకున్నట్లు ఆరోపణలు వినపడుతున్నాయి. ఇలా అక్రమంగా బదిలీ ఉత్తర్వులు పొందిన టీచర్లు ఈ ఏడాది మే 1వ తేదీ రిలీవ్ అయ్యి అదే రోజు జాయిన్ కావాలని విద్యాశాఖ తన ఉత్తర్వుల్లో పేర్కొంది. అయితే ఆ సమయంలో ఎన్నికల కోడ్ అమలులో


GOVERNMENT OF ANDHRA PRADESH
SCHOOL EDUCATION (SER.II) DEPARTMENT
Memo.No.2272734/Ser.II/A.2/2023, Dated.06.06.2024.

| | | |
|---|---|---|
| Sub: | SE – Transfer of certain teachers/Head Masters etc., from one place to another place on personal/mutual basis, subject to relieving the individuals after end of Model Code of Conduct (MCC), 2024 – Kept in abeyance transfer orders - Reg. | |
| Ref: | 1 | Govt.Memo.No.2272734/Ser.II/A.2/2023, Dated. 21.02.2024 |
| | 2. | Govt.Memo.No.2313567/Ser.II/A.2/2023, Dated 21.02.2024 |
| | 3. | Govt.Memo.No.2272734/Ser.II/A.2/2023, Dated. 28.02.2024 |
| | 4. | Govt.Memo.No.2357693/Ser.II/A.2/2023, Dated. 11.03.2024 |
| | 5. | Govt.Memo.No.2357693/Ser.II/A.2/2023, Dated. 14.03.2024 |
| | 6. | Govt.Memo.No.2360025/Ser.II/A.2/2023, Dated. 15.03.2024 |
| | 7. | Govt.Memo.No.2385662/Ser.II/A.2/2023, Dated. 16.03.2024 |
| | 8. | Govt. Memo.No.2272734/Ser.II/A.2/2023, Dated 12.04.2024. |

&&&&&

The attention of the Commissioner of School Education, is invited to the reference 8th cited, wherein it has been ordered that the transfer of certain teachers/Head Masters etc., effected vide references 1st to 7th cited, shall be relieved after end of Model Code of Conduct (MCC), 2024.

2. Government, after careful consideration, hereby kept in abeyance the above transfer orders until further orders.

3. The Commissioner of School Education, the Regional Joint Directors of School Education and the District Educational Officers, are therefore, requested to take further necessary action accordingly, in the matter.

PRAVEEN PRAKASH
PRINCIPAL SECRETARY TO GOVERNMENT

To
The Commissioner of School Education, A.P., Atmakur Village, Mangalagiri Mandal, Guntur District.
All the Regional Joint Directors of School Education in the State.
All the District Educational Officers in the State.
Copy to
PS to Principal Secretary(SE).

//FORWARDED :: BY ORDER//

SECTION OFFICER

టీచర్ల బదిలీలను రద్దు చేస్తూ కమీషనర్ జారీ చేసిన ఉత్తర్వులు

ఉన్నందున...కోడ్ ముగిసే వరకు బదిలీ అయిన టీచర్లు రిలీవ్, జాయిన్ కాకూడదని, తర్వాత ఉత్తర్వులు ఇచ్చేంత వరకు ఆ బదిలీలను తాత్కాలికంగా నిలపాలని రాష్ట్ర విద్యాశాఖ ఉన్నతాధికారులు జిల్లా అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అయితే అక్రమ బదిలీలను పూర్తిగా రద్దు చేస్తూ విద్యాశాఖ కమీషనర్ ఉత్తర్వులు జారీ చేశారు. అయితే ఆ బదిలీ ఉత్తర్వులను చూసి ఆశతో ఉన్న టీచర్లు తీవ్ర నిరాశకు గురయ్యారు. తమ బదిలీ ఉత్తర్వులు అమలు కాకపోగా...తాము ఖర్చు పెట్టిన డబ్బులు కూడా వెనక్కి రాకపోవడంతో టీచర్లు అయోమయానికి గురవుతున్నారు. ఈ అక్రమ బదిలీలపై నూతన ప్రభుత్వం స్పందించి టీచర్ల నుంచి అక్రమంగా వసూళ్లు చేసిన ఆ టీచర్ సంఘం రాష్ట్ర అధ్యక్షులు, రాష్ట్ర విద్యాశాఖలోని ఓ అధికారిపై విచారించి చర్యలు తీసుకోవాలని పలువురు బాధిత టీచర్లు కోరుతున్నారు. అయితే దీనిపై నూతన ప్రభుత్వం స్పందిస్తుందా? లేదా? అన్నది వేచి చూడాల్సి ందే.

**బదిలీలను రద్దు చేశాము : డీఈవో బి.వరలక్ష్మి**

ఇటీవల జరిగిన టీచర్ల బదిలీలను కమీషనర్ ఉత్తర్వులు మేరకు రద్దు చేశాము. బదిలీ అయిన టీచర్లను ఎవరు రిలీవ్ చేయకూడదని, జాయిన్ చేసుకోకూడదని ఎంఈవోలు, హెచ్ఎంలకు ఆదేశాలు జారీ చేశాము.

# విజయవంతంగా ముగిసిన ఎన్నికల ప్రక్రియ

**- జిల్లాలో ఎన్నికలు విజయవంతంగా పూర్తి కావడం పట్ల హర్షం**
**- పేరు పేరునా అందరికీ ధన్యవాదాలు తెలిపిన జిల్లా కలెక్టర్**

**అనంతపురం కలెక్టరేట్, జూన్ 6 ప్రభాతవార్త**

జిల్లాలో సాధారణ ఎన్నికలు-2024 ప్రక్రియ ప్రశాంతంగా, శాంతియుతంగా, విజయవంతంగా పూర్తి కావడం జరిగిందని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ వినోద్‌కుమార్ పేర్కొన్నారు.

ఎన్నికలు విజయవంతంగా, సజావుగా నిర్వహించేందుకు సహకరించిన ప్రజలు, ఎన్నికల అధికారులు, జిల్లా అధికారులు, మీడియా మిత్రులు, ఎన్నికల పరిశీలకులు, ప్రతి ఒక్కరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. మార్చి నెలలో ఎన్నికల షెడ్యూల్ విడుదలైనప్పటి నుండి కౌంటింగ్ ప్రక్రియ వరకు ఎన్నికల నిర్వహణలో వివిధ శాఖల అధికారుల సహాయ సహకారాలు, భాగస్వామ్యం మరువలేనిదన్నారు.

కౌంటింగ్ ప్రక్రియ సజావుగా, ప్రశాంతంగా, నిష్పక్షపాతంగా, పారదర్శకంగా నిర్వహిండంలో సహకరించిన ప్రతి ఒక్కరికి అభినందనలు తెలిపారు. అన్ని శాఖల అధికారులు సమన్వయం చేసుకుని సమిష్టి కృషితో ఎన్నికలను పారదర్శకంగా పూర్తి చేయడం జరిగిందన్నారు. విజయవంతంగా కౌంటింగ్ నిర్వహణకు ఎప్పటికప్పుడు సూచనలు, సలహాలు అందచేసిన రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి, అదనపు రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారులకు జిల్లా ఎన్నికల అధికారి ధన్యవాదాలు తెలియచేశారు. జిల్లాలో శాంతిభద్రతలకు ఎలాంటి విఘాతం కలగకుండా ప్రశాంత వాతావరణంలో కౌంటింగ్ నిర్వహించడం చాలా సంతోషకరమన్నారు. జిల్లా స్థాయిలో అందరు అధికారులు, పోలీసు అధికారులు సమన్వయంతో ఎన్నికల ప్రక్రియ విజయవంతంగా జరిగిందన్నారు.


మాట్లాడుతున్న కలెక్టర్

అలాగే కౌంటింగ్ ముగిసిన తరువాత జిల్లాలో శాంతిభద్రతలను కాపావాలని కోరారు. ఎన్నికలు విజయవంతంగా పూర్తి కావడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ ఇందుకు సహకారాన్ని అందించిన ప్రజలందరికి, ఇతర భాగస్వాములందరికి కృతజ్ఞతలు తెలిపారు.

# గొడవలు, అల్లర్లకు దిగితే ఎవర్నీ ఉపేక్షించవద్దు..!

**-డీఎస్పీ, యుపీఎస్, రూరల్ సీఐలు, ఎస్ఐతో ఎస్పీ గౌతమిసాలి ఆదేశం**
**-నియోజకవర్గ కేంద్రం ఉరవకొండలో పర్యటించి తాజా పరిస్థితులపై ఆరా**


డీఎస్పీ, సీఐలు, ఎస్ఐలతో సమావేశమై సూచనలు చేస్తున్న ఎస్పీ గౌతమి సాలి


ఉరవకొండలో పర్యటిస్తున్న జిల్లా ఎస్పీ గౌతమి సాలి

**ఉరవకొండ, జూన్ 6 ప్రభాతవార్త**

గొడవలు, అల్లర్లకు దిగితే ఎవర్నీ ఉపేక్షించకుండా చట్టపరమైన చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ గౌతమిసాలి ఆదేశించారు. గురువారం మధ్యాన్నం ఎస్పీ నియోజకవర్గ కేంద్రమైన ఉరవకొండ పట్టణంలోని క్లాక్ టవర్ కూడళి, పాతపేట, గాంధీబజార్, తదితర ప్రాంతాల్లో పర్యటించి తాజా పరిస్థితులపై ఆరా తీశారు. అనంతరం స్థానిక రూరల్ సర్కిల్ కార్యాలయం చేరుకొని గుంతకల్లు డీఎస్పీ శివభాస్కర్‌రెడ్డి, అప్‌గ్రేడ్ పోలీస్ స్టేషన్ సీఐ సురేష్ బాబు, రూరల్ సీఐ ప్రవీణ్‌కుమార్, ఎస్ఐ రాఘవేంద్రప్పలతో ప్రత్యేకంగా సమావేశం నిర్వహించి పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో శాంతిభద్రతలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ గౌతమిసాలి మాట్లాడుతూ సమ స్యాత్మక కాలనీలపై ప్రత్యేక దృష్టి సారించి నిరంతరం మోబైల్ పార్టీలచే పెట్రో లింగ్ నిర్వహించాల న్నారు. ఇంకా అవసరమనుకుంటే పట్టణంలోనే కాకుండా గ్రామాల్లో కూడా పికెట్లు ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఎవరైనా అల్లర్లకు, విధ్వంసాలకు పాల్పడితే చట్టపరంగా గట్టి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అనంతరం మీడియా తో మాట్లాడిన ఎస్పీ గౌతమిసాలి ఈనెల 4 ఓట్ల లెక్కింపు ప్రజలు, అధి.కా రులు, రాజకీయ నాయకుల సహకారంతో ప్రశాంతంగా జరిగిందన్నారు. ఓట్ల లెక్కింపు అనంతరం పరిణామాలపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించామన్నారు. ప్రభుత్వ, ప్రైవేటు ఆస్తుల ధ్వంసం జరుగకుండా మోబైల్ పోలీస్ పార్టీలచే నిరంతర పర్యవేక్షణ కొనసాగు తోందన్నారు. సమస్యాత్మక గ్రామాలపై ప్రత్యే క నిఘా పెట్టామని ఎప్పటిక ప్పుడు సమాచారాన్ని సేకరించి సమీ క్ష జరు పుతున్నామన్నారు. ఎక్కడైనా సమస్యలుంటే ఎవరైనా పిర్యాదు చేయ వచ్చని వాటిపై తగిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ గౌతమిసాలి అన్నారు.


మీడియాతో మాట్లాడుతున్న ఎస్పీ గౌతమి సాలి

# కాబోయే ముఖ్యమంత్రి చంద్రబాబుతో పయ్యావుల, కాలవ భేటి

**అనంతపురం, జూన్ 6 ప్రభాతవార్త బ్యూరో**

టిడిపి అధినేత, కాబోయే రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడును రాయదుర్గం శాసన సభ్యులు కాలవ శ్రీనివాసులు, ఉరవకొండ ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్ గురువారం ఉండవల్లి లోని చంద్రబాబు నివాసంలో కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. రాష్ట్రంలో టిడిపి అభ్యర్థులు పెద్ద ఎత్తున గెలిచి సునామీలా టిడిపి, జనసేన, బిజెపి కూటమి విజయానికి కారకులైన చంద్రబాబు నాయుడు చేసిన కృషిని అభినందిస్తూ ఎమ్మెల్యేలు కాలవ శ్రీ నివాసులు, పయ్యావుల కేశవ్‌లు ప్రత్యేకంగా అభినందనలు, కృతజ్ఞతలు తెలియజేశారు.



చంద్రబాబునాయుడును కలిసిన కాలవ శ్రీనివాసులు, పయ్యావుల కేశవ్

02ATP27_02ATP27.qxd 06-06-2024 PM 10:41 Page 1



# జరగని దాడిని సృష్టించుకుని టిడిపిపై నిందమోపడం ఊసరవెల్లి చర్య

**-సిసి పుటేజిల ద్వారా ఎందుకు నిరూపించలేకపోతున్నారో తెలపాలి -విలేఖరుల సమావేశంలో కూటమి నాయకుల డిమాండ్**

కళ్యాణదుర్గం, జూన్ 6 ప్రభాతవార్త



విలేఖరుల సమావేశంలో ప్రసంగిస్తున్న మున్సిపల్ మాజీ చైర్మన్ వైపి రమేష్,కూటమి నాయకులు

వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు మాదినేని ఉమామహేశ్వర నాయుడు తన ఇంటి అవరణలోని వాహనాలపై జరగని దాడిని సృష్టించుకుని వాహనాలను, ప్రచారరథాన్ని ధ్వంసం చేశారని అసత్య అరోపణలతో ప్రజలను మభ్యపెడుతున్నారని, తెలుగుదేశం పార్టీ నాయకుల దాడిగా చిత్రీకరించేందుకు ప్రయత్నిస్తున్నారని, నిజంగా దాడి జరిగి ఉంటే తన ఇంటి అవరణలో ఉన్న సిసి పుటేజిల ద్వారా ఎందుకు నిరూపించలేకపోతున్నారని ఇదొక రంగులు మార్చే ఊసరవెల్లి చర్యగా ఉందని తెలుగుదేశం పార్టీ కూటమి నాయకులు తీవ్రంగా విమర్శించారు, గురువారం రాత్రి స్థానిక తెలుగుదేశం పార్టీ ఎన్‌టిఅర్ భవన్‌లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో తెలుగుదేశం పార్టీ మున్సిపల్ మాజీ చైర్మన్ వై.పి.రమేష్, మండల కన్వీనర్ గోళ్ల వెంకటేశులు, బిజెపి జిల్లా కార్యదర్శి సోమశేఖర్, జనసేన నియోజకవర్గ ఇన్‌ఛార్జి బాల్యం రాజేష్ తదితరులు మాట్లాడుతూ బుధవారం రాత్రి కళ్యాణదుర్గం ఎమ్మెల్యేగా అధిక మెజారిటీతో గెలుపొందిన అమిలినేని సురేంద్రబాబు విజయోత్సవ ర్యాలీ నిర్వహిస్తుంటే ఓర్వలేక రాత్రి తన ఇంటిలోని వాహనాలపై టిడిపి నాయకులు దాడి చేసి వాహనాలను ధ్వంసం చేశారని అరోపించడంలో ఏ మాత్రం నిజం లేదన్నారు. గతంలో ఎన్నో సందర్భాల్లో జిమ్మిక్కు రాజకీయాలు చేసిన ఉమామహేశ్వరనాయుడు మరోసారి జరగని దాడిని జరిగినట్లుగా చిత్రీకరించే ప్రయత్నం చేసారని అరోపించారు. 2019లో కళ్యాణదుర్గం టిడిపి తెలుగుదేశం అభ్యర్థిగా పోటీ చేసి, ఓడిపోయిన మరుసటి రోజునే బ్రహ్మసముద్రం మండలంలో ఎన్‌టిఅర్ విగ్రహాన్ని కాల్చి వేసారని హడావుడి చేసిన సంఘటనపై అనుమానాలు వ్యక్తం అవుతున్నాయన్నారు. తాజాగా టిడిపి అభ్యర్థి అమిలినేని సురేంద్రబాబు ఎర్రనేల వీధిలో అధికారుల అనుమతితో ప్రచారం నిర్వహిస్తుంటే కావాలని వైఎస్అర్ ప్రచారవాహనం అడ్డుగా ఉంచి కయ్యానికి కాలు దువ్వారన్నారు. పోస్టల్ బ్యాలెట్ సమయంలో పోలీస్ స్టేషన్ అవరణలోనే అమిలినేని సురేంద్రబాబు తనయుడు యశ్వంత్‌పై రాళ్లదాడి చేసారని, పోలింగ్ రోజున కుందుర్పి మండలం బెస్తరపల్లిలో టిడిపి నాయకులు ధర్మతేజ కారుపై దాడి చేసి అద్దాలు పగులకొట్టి కవ్వింపు చర్యలకు పాల్పడినా సంయమనం పాటించామన్నారు. టిడిపి అభ్యర్థి అమిలినేని సురేంద్రబాబు కళ్యాణదుర్గం అభివృద్ధి కోసమే రాజకీయాల్లోకి వచ్చామని, ప్రత్యర్థులు కవ్వింపు చర్యలకు పాల్పడినా ఎవరూ స్పందించవద్దని సూచించిన నేపథ్యంలోనే తాము సహనంగా ఉంటున్నామన్నారు. వైఎస్అర్ కాంగ్రెస్ పార్టీ ఘోరంగా ఓటమి చెందడంతో కళ్యాణదుర్గం వైఎస్అర్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జి పదవి కోసం జరగని దాడులను తానే సృష్టించి ఊసరవెల్లి రాజకీయాలు చేస్తున్నారని ఎద్దేవా చేసారు. ఇలాంటి చౌకబారు రాజకీయాలు చేస్తే ఊరుకునేది లేదని, దాడి జరిగిఉంటే సిసి పుటేజిల ద్వారా ఎందుకు నిరూపించడం లేదని ప్రశ్నించారు. కళ్యాణదుర్గంలో అమిలినేని సురేంద్రబాబు పోటీ చేయడం ఈ ప్రాంత ప్రజలు అదృష్టంగా భావిస్తున్నారని, కరువు శాశ్విత నివారణ కోసం 114 చెరువులను నీరు తెస్తారని కొండంత అశతో అధిక మెజారిటీతో ప్రజలు అశీర్వదిస్తే ఓర్చుకోలేని ఉమామహేశ్వరనాయుడు చౌకబారు ఊసరవెల్లి రాజకీయాలను మభ్యపెట్టలేరన్నారు. భవిష్యత్తులో ఇలాంటి అసత్య ప్రచారాలకు పాల్పడితే చట్టపరిధిలోనే తాము వ్యవహరించి తగిన బుద్ధి చెబుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి, బిజెపి, జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ద్విచక్రవాహనం, ఆటో ఢీ

**- నలుగురికి తీవ్రగాయాలు - ఇద్దరి పరిస్థితి విషమం**



తీవ్రంగా గాయపడిన జయసింహ, అనంతపురం తరలించిన 5సంవత్సరాల కుమారుడు మోక్షిత్, గాయపడిన ఆటో డ్రైవర్ నాగేంద్ర

బత్తలపల్లి, జూన్ 6 ప్రభాతవార్త

బత్తలపల్లి నుండి వేల్పుమడుగు వెలుతున్న ఆటో ఎదురుగా వస్తోన్న ద్విచక్రవాహనాన్ని ఢీకొన్న ప్రమాదంలో నలుగురు గాయపడ్డారు వీరిలో ద్విచక్రవాహనంలో వస్తోన్న తండ్రి, కొడుకు తీవ్రంగా గాయపడ్డారు. గురువారం అనంతపురంకు చెందిన నాగేంద్ర వేల్పుడుగుకు చెందిన వృద్దుడైన నల్లప్పను ఆటోలో ఎక్కించుకుని వేల్పుమడుగుకు వెలుతుండగా గంటాపురం గ్రామానికి చెందిన తండ్రి కొడుకులు ద్విచక్రవాహనంలో వస్తుండగా ఢీకొనింది. ఈ ప్రమాదంలో ద్విచక్రవాహనంలో వస్తోన్న జయసింహ, అతని కొడుకు మోక్షిత్, ఆటోలోని డ్రైవర్ నాగేంద్ర, వృద్దుడు నల్లప్పలు గాయపడ్డారు. వీరిని బత్తలపల్లి ఆర్డీటికి తరలించి ప్రథమ చికిత్స అందించారు. వీరిలో తీవ్రంగా గాయపడిన జయసింహ, మోక్షిత్‌లను అనంతపురం తరలించారు. బత్తలపల్లి పోలీసులు కేసు నమోదు చేసుకుని ధర్యాప్తు చేపట్టారు.

# సురేంద్రబాబుపై బురద జల్లే మాటలు మానుకోవాలి

**- టిడిపి నాయకులు**



మాట్లాడుతున్న టిడిపి నాయకులు

కళ్యాణదుర్గం టౌన్, జూన్ 6 ప్రభాతవార్త

పట్టణంలోని టిడిపికార్యాలయంలో మాజీమున్సిపల్ చైర్మన్ వైపి రమేష్, మాజీ వైస్‌ఎంపిపి గోళ్లవెంకటేషులు, బిజెపినాయకుడు సోమశేఖర్ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. వారు మాట్లాడుతూ.. ఊసరవెల్లి ఉమా మహేశ్వరనాయుడు నీవు మా ఎమ్మెల్యే సురేంద్రబాబు గురించి మాట్లాడే అర్హత నీకు లేదన్నారు. నీకు వైసీపీ ఇన్‌చార్జ్ కోసం కారు అద్దాలు పగలగొట్టుకొని టిడిపి నాయకులపై తోయడం సమంజసం కాదన్నారు. నీకు ఇన్‌చార్జ్ పదవి కావాలటే ఇప్పిస్తామన్నారు. నిజంగా మా పార్టీ నాయకులు దాడులు చేస్తే సిసి పుటేజీలు బహిర్గతం చేయండి అన్నారు. మాదినేని ఉమా ఎక్కడుంటే అక్కడ వారికి ఓటమి తప్పదన్నారు. వైసీపీ పార్టీ ఇన్‌చార్జ్ పదవి కోసమే నీ డ్రామాలు చేస్తున్నారన్నారు. 2019 నుంచి నీ డ్రామాలు చూసి తట్టుకోలేకనే బయటకు వచ్చామన్నారు. సురేంద్రబాబు వంటి మంచివ్యక్తిపై బురద జల్లే మాటలు మాట్లాడితే మరోసారి ఊరుకోమన్నారు. మా నాయకుడు అభివృద్ధి మాత్రమే ధ్యేయంగా పనిచేస్తున్నారన్నారు. ఎటువంటి గొడవలకు పాల్పడవద్దని మాకు ఎప్పుడు చెప్పేవారన్నారు. అటువంటి వ్యక్తిపై లేనిపోని మాటలు మాట్లాడడం మానుకోమన్నారు.

# అనధికారికంగా ఎవరైనా విధులకు గైర్హాజరైతే చర్యలు

**- సచివాలయాల ఆకస్మిక తనిఖీలో ఎంపీడీఓ సుబ్బరాజు**



ఆమిద్యాల సచివాలయం తనిఖీ చేసి సిబ్బందికి సూచనలిస్తున్న ఎంపీడీఓ సుబ్బరాజు

ఉరవకొండ, జూన్ 6 ప్రభాతవార్త

పై అధికారుల అనుమతి లేకుండా ఎవరైనా అనధికారికంగా విధులకు గైర్హాజరైతే వారిపై క్రమశిక్షణ చర్యలు తప్పవని ఎంపీడీఓ సుబ్బరాజు పేర్కొన్నారు. గురువారం ఆయన మండల పరిధిలోని చిన్నముష్టూరు, ఆమిద్యాలలోని 1,2 సచివాలయాలు, రాకెట్ల సచివాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా హాజరు పట్టికను ఆధారం చేసుకొని బయోమెట్రిక్ అటెండెన్స్‌ను తనిఖీ చేసి వివిధ విభాగాల సంబంధించి వివరాలపై ఆరా తీశారు. ప్రభుత్వ పనిదినాల్లో సచివాలయాల సిబ్బంది అందరూ సచివాలయాల్లో ప్రజలకు అందుబాటులో ఉండి వారి సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ కార్యాలయ పరిపాలన అధికారి జయరాములు, పంచాయతీ కార్యదర్శులు రమణకుమార్, నాగభూషణ తదితరులు ఉన్నారు.

# చేనేత వర్గానికి అన్ని మంచి రోజులే

**- సత్యకుమార్ గెలుపుతో చేనేతలకు మంచి రోజులు**

**- చేనేత ప్రముఖులు సందా రాఘవ**

ధర్మవరం, జూన్ 6 ప్రభాతవార్త



సందా రాఘవను అభినందిస్తున్న చేనేతలు



సార్వత్రిక ఎన్నికల్లో ధర్మవరం నియోజకవర్గ కూటమి అభ్యర్థి సత్యకుమార్ గెలుపుకు పాటుపడిన ప్రముఖులలో ఒకరైన ధర్మవరం సందా రాఘవకు పట్టణంలోని చేనేత వర్గ ప్రముఖులు, చేనేత వర్గ నాయకులు, బిసి నాయకులు అభినందనలు తెలిపారు. గురువారం సాయంత్రం ఆయన స్వగృహంలో పలువురు పట్టణానికి చెందిన చేనేత ప్రముఖులు ఎన్డీయే అభ్యర్థిగా పోటీ చేసిన సత్యకుమార్ గెలుపుకు తనవంతు కృషి చేసిన సందా రాఘవకు అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ధర్మవరంలో చేనేత రంగ పరిరక్షణకు చేనేతల అభివృద్ధికి కృషి చేయగల సత్తా ఉన్న సత్యకుమార్‌ను గెలిపించుకోవడం ఎంతో అవసరమని ధర్మవరం నియోజకవర్గ ప్రజలకు తన వంతుగా తెలియజేయడమే కాకుండా సత్యకుమార్ గెలుపు కోసం అహర్నిశలు కృషి చేసి ధర్మవరంలో చేనేత ప్రముఖులందరినీ కలుపుకొని ఎన్డీఏ అభ్యర్థిని బలపరచమని కోరడంతోపాటు చేనేత వద్ద ఓటర్లను ప్రభావితం చేసి సత్యకుమార్ గెలుపుకు దోహదపడడం జరిగిందని, ఈ సందర్భంగా రాఘవ మాట్లాడుతూ.. ధర్మవరం ప్రజల ఆదరాభిమానాలు, ప్రోత్సాలంతోనే ఇది సాధ్యపడిందని ధర్మవరం చేనేత ప్రముఖులు సంధా రాఘవ అన్నారు. ధర్మవరం ప్రజలకు తప్పకుండా మంచి రోజులు రాబోతున్నాయని, ముఖ్యంగా చచేనేత వర్గానికి మంచి జరగబోతుందని అన్నారు. అంతేకాకుండా కనుమరుగవుతున్న చేనేత వృత్తిని అభివృద్ధి చేయడమే కాకుండా చేనేత వర్గానికి అండదండగా ఎమ్మెల్యే సత్యకుమార్ ఉ ంటారని ఆయన అన్నారు.

# జిల్లా క్రికెట్ జట్టుకి ధర్మవరం బాలికలు ఎంపిక

ధర్మవరం రూరల్, జూన్ 6 ప్రభాతవార్త



ఎంపికైన క్రీడాకారులు

ధర్మవరంలో ఆర్డిటి క్రికెట్ కోచింగ్ సెంటర్‌లో ప్రాక్టీస్ చేస్తున్న బాలికలలో ఎస్.నాగజ్యోతి పి.తేజు దీపిక అండర్-19 వి బ ా గ ం ల ో అనంతపురం జిల్లా జట్టుకు ఎంపిక కావడం జరిగిందని క్రికెట్ కోచ్ రాజశేఖర్, పృధ్వి తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ.. జూన్ 7 న ఉంచి 13వ తేది వరకు వెంకటగిరిలో జరిగే అండర్-19 ఇంటర్ డిస్ట్రిక్ట్ టోర్నమెంట్‌లో పాల్గొనడం జరుగుతుందని తెలిపారు. అలాగే అండర్-23 జిల్లా జట్టుకి ఎన్.అనూష ఎంపిక అయినట్లు తెలియజేశారు. ధర్మవరం నుంచి ముగ్గురు అమ్మాయిల జిల్లా టీమ్‌కి సెలెక్ట్ అవ్వడం ఎంతో సంతోషంగా ఉందని తెలిపారు. అందరికి స్పోర్ట్స్ అందించాలి అనే ఉద్దేశ్యంతో ఆర్‌డిటి స్పోర్ట్స్ సెంటర్ పని చేస్తోందని తెలిపారు. ఈ అవకాశాన్ని ఆసక్తిగల క్రీడాకారులు అందుకు వినియోగించుకోవాలని తెలిపారు. అనంతరం ఎంపికైన వారిని అభినందించారు.

# కూల్ డ్రింక్ దుకాణంలో చోరీ...

రాయదుర్గం, జూన్ 06 ప్రభాతవార్త:

పట్టణంలోని శాంతినగర్‌లో ఉన్న కూల్ డ్రింగ్ దుకాణంలో బుధవారం రాత్రి దుండగులు చోరీకి పాల్పడ్డారని కూల్‌డ్రింక్ షాపు యజమాని కృష్ణ గురువారం పోలీస్‌స్టేషన్లో ఫిర్యాదు చేశారు. కూల్ డ్రింక్ షాపుకు వెనుక వైపు నుండి రంధ్రం పెట్టి షాప్‌లోకి వెళ్లి చోరీకి పాల్పడ్డారని పేర్కొన్నారు. షాపులో సుమారు రూ.70వేల వరకు చోరీకి గురైనట్లు వెల్లడించారు. షాప్ లోని గుట్కా మరియు కూల్ డ్రింక్, నగదు, సిగరేట్ ప్యాకెట్లు, నగదు రూ.25వేలు, దేవుడి హుండి నగదు రూ20వేలు, ఇతర వస్తువులు మొత్తం రూ.70వేల వరకు చోరీకి గురయ్యాయన్నారు. చోరీకి పాల్పడ్డ దుండగులపై పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు షాపు యజమాని పేర్కొన్నారు.

# శాంతి భద్రతల పరిరక్షణలో రాజీపడకండి

**- జిల్లా ఎస్పీ గౌతమి శాలి**



వినాయకసర్కిల్‌లో పోలీసులతో మాట్లాడుతున్న జిల్లా ఎస్పీ

రాయదుర్గం, జూన్ 06 ప్రభాతవార్త:

శాంతిభద్రతల పరిరక్షణలో రాజీపడొద్దని జిల్లా ఎస్పీ గౌతమిశాలి పేర్కొన్నారు. గురువారం పట్టణంలోని స్థానిక పోలీస్‌స్టేషన్‌ను తనిఖీ చేసి సమస్యాత్మక ప్రాంతాలలో ఎస్పీ పర్యటించారు. లక్ష్మిబజార్, కణేకల్లు రోడ్డు, ఓబుళాచారీ రోడ్డు, నేసేపేట, శాంతినగర్, వినాయకసర్కిల్, తేరుబజార్, మారెమ్మగుడి వీధి, పైతోట తదితర ప్రాంతాలలో కలియతిరిగారు. ఆయా కాలనీలల్లోని తాజా పరిస్థితులపై ఆరా తీశారు. ఆయా ముఖ్యమైన కాలనీలలో మొబైల్ బృందాలచే పెట్రోలింగ్ నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. జిల్లా ఎస్పీతో పాటు కళ్యాణదుర్గం డీఎస్పీ బి.శ్రీనివాసులు, రాయదుర్గం సీఐ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రత్యేక పూజలు అందుకున్న మార్కండేయ స్వామి

ధర్మవరం రూరల్, జూన్ 6 ప్రభాతవార్త



స్వామివారి మూల విరాట్

పట్టణంలోని బ్రహ్మణ వీధిలో గల మార్కాండేయ స్వామి ఆలయంలో గురువారం ప్రత్యేక పూజలను అర్చకులు నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యసిద్ధి వినాయక స్వామి, కాశీ విశ్వేశ్వరస్వామి, అభయ ఆంజినేయస్వామి, శ్రీ భద్రావతి భావన రుషులవారికి ప్రత్యేక పూజలతోపాటు అభిషేకాలు, అర్చకులు నిర్వహించారు. తదుపరి సాయంత్రం అన్నమయ్య సేవా మండలి అధ్యక్షులు పోరాళ్ల పుల్లయ్య వారి శిష్య బృందంతో భజన కార్యక్రమంలో అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం వేదమంత్రాలు, మంగళ వాయిద్యాల, భక్తాదులు, ఆలయ కమిటీ నడుమ నిర్వహించారు. ఈకార్యక్రమంలో అధ్యక్షులు జగ్గా చిన్న సింగరయ్యతోపాటు ఆలయ కమిటీ సభ్యులు, పద్మశాలియా కుల బాంధవులు పాల్గొన్నారు.

# అప్రజాస్వామ్యక నిర్ణయాల వలనే జగన్ ప్రభుత్వాన్ని ప్రజలు విస్మరించారు.

పుట్టపర్తి రూరల్ జూన్ 06 ప్రభాతవార్త

అప్రజాస్వామ్యక నిర్ణయాలు, కార్మిక, కర్షక, రైతుల వ్యతిరేక విధానాల తీరు ప్రజలను విస్మయానికి గురుచేసి వైసిపి ప్రభుత్వాన్ని అధోగతి పాలు చేసిదని సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఓబులు పేర్నొన్నారు. గురువారం పుట్టపర్తి సిపిఎం కార్యలయంలో నిర్వహించిన విలేఖరుల సమావేశంలో సిఐటియు రాష్ట్ర అధ్యక్షులుతో పాటు సిఐటియు జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసులు, జిల్లా ప్రధానకార్యదర్శి ఈ ఎస్ వెంకటేష్, శ్రామిక మహిళా జిల్లా కన్వీనర్ దిల్షాద్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జి ఓబులేసు మాట్లాడుతూ ఇటివల జరిగిన పార్లమెంట్ రాష్ట్రంలో అసెంబ్లి ఎన్నికలలో ప్రజలు ఇచ్చిన తీర్పును గౌరవిస్తున్నామని ఎన్డీఏ కూటమి అభ్యర్దుల ఘనవిజయానికి దోహదపడిన ప్రజలకు కార్మికులకు రైతులకు రాష్ట్ర కమిటి తరుపున స్వాగతిస్తున్నామని తెలిపారు. వైసిపి ప్రభుత్వం అనాలోచిత నిర్ణయాలైన ఇసుక, మద్యం, మాఫి యా, కొండలు, గుట్టలు, భూములు. అక్రమణులు మంత్రులు ఎమ్మెల్యేలు మాటతీరు వంటి ఎన్నో ప్రజావ్యతిరేఖ విధానల వలన నేడు జగన్ ప్రభుత్వం చతికిల పడిందని అందుకోసమే ఏ ప్రభుత్వం ఐన రైతులను, కార్మికులను, ఉద్యోగులను విస్మరించకూడదని గతంలో సైతం ప్రజల పక్షార నిలబడి ఎన్నోసార్లు ప్రజాసమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లే వాటిని ప్రభుత్వ పెద్దలు చెత్తబుట్టలో వేశారని తెలిపారు. ముఖ్యంగా అంగన్వాడీ మున్సిపల్ కార్మికులు ఆశాలు ఉపాధ్యాయులు, ప్రభుత్వ ఉద్యోగులు తమ న్యాయమైన కోర్కెలు తీర్చాలని ఎన్నోసార్లు వారిపక్షాన నిలబడి పోరాడి సమస్యలను పరిష్కరించమని కోరితే లాఠీలకు పనిచెప్పి తరిమారని తెలిపారు. నేడు ప్రజలు ఓడించారని కన్నీరు పెట్టిన జగన్ గతంలో లక్షలాది మంది ప్రజలతో కన్నీళ్లు పెట్టించాడని గుర్తు చేశారు. బిజెపి రామున్ని అడ్డం పెట్టుకొని రాముని గుడి కట్టిన నిమోజకవర్గంలోనే ఓటమి చవిచూసిందని మతతత్వంతో లబ్ది పొందాలని చూస్తే ప్రజలే బుద్ధి చెప్తారని హెచ్చరించారు.



సమావేశంలో మాట్లాడుతున్న సిఐటియు నాయకులు

# కూటమి ప్రభుత్వం రైతు సమస్యల పరిష్కారంపై దృష్టి పెట్టాలి

**- సీపీఎం పార్టీ మండల కన్వీనర్ ఎన్.మధుసూదన్**

ఉరవకొండ, జూన్ 6 ప్రభాతవార్త



విలేఖరులతో మాట్లాడుతున్న సీపీఎం పార్టీ మండల కార్యదర్శి ఎన్.మధుసూదన్

రాష్ట్రంలో నూతనంగా ఏర్పడనున్న కూటమి ప్రభుత్వం రైతాంగ సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని సీపీఎం పార్టీ మండల కన్వీనర్ ఎన్.మధుసూదన్ కోరారు. గురువారం ఆయన స్థానిక విలేఖరులతో మాట్లాడుతూ ఇది ప్రతికారాలు తీర్చుకునే సమయం కాదని ఇది ఏ పార్టీకు మంచిది కాదన్నారు. గతంలో జరిగిన ఘటనలను మనసులో పెట్టుకొని ఒకరిపై ఒకరు దాడులు చేసుకోవడం తగదన్నారు. ఉరవకొండ నియోజకవర్గ ప్రజలందరం కలిసి మెలిసి ఉండాలని అప్పుడే నియోజవర్గ అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. సీపీఎం పార్టీగా నియోజకవర్గ అభివృద్ధికి, ప్రజా సమస్యల పరిష్కారానికి తమ సంపూర్ణ సహకారం ఉంటుందని ఎన్.మధుసూదన్ పేర్కొన్నారు.

# పయ్యావుల కేశవ్ గెలుపుపై మొక్కు చెల్లించుకున్న టీడీపీ ఎస్సీసెల్ కన్వీనర్ వరప్రసాద్

**- షిరిడి సాయిబాబా ఆలయంలో 101 టెంకాయలు కొట్టి ప్రత్యేక పూజలు**



షిరిడిసాయి బాబా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న దృశ్యం



ఆలయం ముందు 101 టెంకాయలు కొడుతున్న దృశ్యం

ఉరవకొండ, జూన్ 6 ప్రభాతవార్త

ఉరవకొండ ఎమ్మెల్యేగా పయ్యావుల కేశవ్ గెలుపొందడంతో పట్టణానికి చెందిన తెలుగుదేశం పార్టీ ఎస్సీ సెల్ మండల కన్వీనర్ యం.వరప్రసాద్ గురువారం మొక్కు చెల్లించుకున్నారు. పట్టణంలోని షిరిడి సాయిబాబా ఆలయంలో ఎస్సీ సెల్ ఆధ్వర్యంలో 101 టెంకాయలు కొట్టి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా యం.వరప్రసాద్ మాట్లాడుతూ నియోజకవర్గం నుండి పయ్యావుల కేశవ్ ఐదుసార్లు ఎమ్మెల్యేగా గెలుపొంది చరిత్ర సృష్టించారని ఆయనకు చంద్రబాబునాయుడు మంత్రివర్గంలో స్థానం లభించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షులు మాదినేని రామాంజినేయులు, మాజీ వైఎస్ ఎంపీపీ పి.రాజేష్, వార్డు సభ్యుడు యం.రామాంజినేయులు, మాజీ వార్డు సభ్యుడు చింతా చంద్రమోహన్, నాయకులు బాబు, గంగాధర్, క్రిష్ణ, రవివర్మ, వీరేష్, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా శ్రీశనీశ్వరస్వామి జయంతి వేడుకలు

అమరాపురం, జూన్ 6 ప్రభాతవార్త



విశేష పూజలు నిర్వహిస్తున్న దృశ్యం

మండల కేంద్రంలోని శ్రీశనీశ్వరస్వామి దేవాలయంలో స్వామివారి జయంతి సందర్భంగా విశేష పూజా కార్యక్రమాలను అర్చకులు నరసింహబట్టర్ ఆధ్వర్యంలో గురువారం వైభవంగా నిర్వహించారు.

ఈ సందర్భంగా తెల్లవారుజామున స్వామివారి విగ్రహానికి మరియు నవగ్రహాలకు తైలాభిషేకం, పంచామృతాభిషేకం, విశేష పూజా కార్యక్రమాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. విచ్చేసిన భక్తులకు తీర్థప్రసాదాలను అందచేశారు.

# గుండుమల తిప్పేస్వామి శ్రీనివాసమూర్తిలను సన్మానించిన బిజెపి చంద్రశేఖర్



తేదేపా నాయకులను సన్మానించిన బిజెపి చంద్రశేఖర్

మడకశిర జూన్ 06 ప్రభాతవార్త;

తెలుగుదేశం పార్టీ మడకశిర అభ్యర్థి ఎ ంఎస్.రాజు విజయం కోసం ఎంతో కృషి చేసిన తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ ఎమ్మెల్సీ మడకశిర నియోజకవర్గ ఇంఛార్జ్ గుండుమల తిప్పేస్వామి, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ శ్రీనివాసమూర్తి లను స్థానిక బాలాజి నగర్ లోని తేదేపా కార్యాలయంలో బిజెపి రాష్ట్ర కిసాన్ మోర్చా రాయలసీమ జోనల్ ఇంఛార్జ్ చంద్రశేఖర్ ఆధ్వర్యంలో బిజెపి నాయకులు శాలువాలు కప్పి పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా అసెంబ్లీ ఇంఛార్జ్ డాక్టర్ కెఆర్‌వి.గుప్తా, మాజీ పట్టణ అధ్యక్షులు శ్రీకాంత్ చిన్ని, కిసాన్ మోర్చా మండలాధ్యక్షులు మెలవాయి నారాయణప్ప, పట్టణ ఉపాధ్యక్షులు భానుదాస్, జిల్లా కార్యవర్గసభ్యులు ఎస్.ఎన్.హనుమంతు, చీపులేటి నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# దోమలు నీటిలో గుడ్లు పెట్టి అభివృద్ధి చెందుతాయి

**- చిన్నముష్టూరులో మలేరియాపై అవగాహన కార్యక్రమం**



చిన్నముష్టూరు గ్రామంలో ప్రజలకు అవగాహన కల్పిస్తున్న ఆరోగ్య సిబ్బంది

ఉరవకొండ, జూన్ 6 ప్రభాతవార్త

మాలేరియా జ్వరాలకు కారణమయ్యే ఆడ అనాఫిలస్ దోమలు నీటిలో గుడ్లు పెట్టి అభివృద్ధి చెందుతాయని ఇంట్లోగాని, ఇంటి పరిసరాల్లోగాని నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని ప్రతి శుక్రవారం డ్రై డేను పాటించాలని రాకెట్ల పీహెచ్‌సీ సీహెచ్‌ఓ నాగ రంగయ్య సూచించారు. రాకెట్ల పీహెచ్‌సీ ఆధ్వర్యంలో గురువారం మండల పరిధిలోని చిన్నముష్టూరు గ్రామంలో ప్రజలకు మలేరియా జ్వరాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సీహెచ్‌ఓ నాగ రంగయ్య మాట్లాడుతూ మలేరియా జ్వరం వచ్చిన వారికి మొదట చలివేసి జ్వరం వచ్చి తరువాత చమటలు పట్టి జ్వరం విడిచిపెడుతుందని ఇలాంటి లక్షణాలు ఉంటే మలేరియాగా భావించి వెంటనే వైద్యులను సంప్రదించాలన్నారు. దోమ పుట్టకుండా, కుట్టకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, దోమతెరలు, లిక్విడేటర్లు, మస్కిటో కాయిల్స్ వాడాలని సాయంత్రం వేళల్లో వేపాకు పొగ వేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్‌వైజర్ శేఖర్, ఏఎన్ఎం హేమలత, సీఓ భగవాన్‌దాస్ తదితరులు పాల్గొన్నారు.

03ATP27_03ATP27.qxd 06-06-2024 PM 10:42 Page 1



# కర్ణాటక వార్తలు

## వాల్మీకి ఎస్టీ కార్పొరేషన్ నుంచి నిధుల మళ్లింపు

**- హైదరాబాద్ బ్యాంకులో 45కోట్లు సీజ్ చేసిన సిబిఐ**

బెంగళూరు,జూన్6,ప్రభాతవార్త ప్రతినిధి

బెంగళూరులోని వాల్మీకి ఎస్టీ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ నుంచి నిధుల అక్రమ మళ్లింపు కేసును దర్యాప్తు చేస్తున్న సిబిఐ అధికారులు గురువారం హైదరాబాద్‌లోని ఒక ప్రవేట్ బ్యాంకులోని 45కోట్ల రూపాయలను సీజ్ చేసింది. వాల్మీకి కార్పొరేషన్ నుంచి 94కోట్ల 73లక్షల రూపాయలను కార్పొరేషన్‌కు చెందిన ఉన్నతాధికారులు హైదరాబాద్‌లోని ఒక డొల్లబ్యాంకులోని 18ఖాతాలకు అక్రమంగా మళ్లించారు. ఈ అక్రమాలతో భయపడిన కార్పొరేషన్ అధికారి చంద్రశేఖరన్ శివమొగ్గలోని తన నివాసంలో ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. అతడి వద్ద లభించిన డెత్‌నోట్‌లో వాల్మీకి కార్పొరేషన్ నుంచి మంత్రి నాగేంద్ర చెప్పిన మేరకు నిధులను హైదరాబాద్ బ్యాంకుకు మళ్లించారని పేర్కొన్నారు. ఈ కారణం చేత మంత్రి నాగేంద్ర రాజీనామాకు కర్ణాటక ప్రతిపక్ష పార్టీ బిజెపి డిమాండ్ చేస్తోంది. ఈ కేసులో ఇప్పటికే ఎస్టీ కార్పొరేషన్ మాజీ ఎండి పద్మనాభ, సీనియర్ అక్కౌంటెంట్ పరశురామ్, మంత్రి నాగేంద్ర పిఏ నాగరాజు, నాగేశ్వరరావు, హైదరాబాదు డొల్లబ్యాంకు ఎండి సత్యనారాయణను ఎస్ఐటి అధికారులు అరెస్టు చేశారు. ఈ కేసుకు సంబంధించి ఎంజీరోడ్డులోని యూనియన్ బ్యాంకునుంచి హైదరాబాదు బ్యాంకుకు నిధులు అక్రమంగా తరలినట్లు తేలటంతో యూనియన్ బ్యాంకు అధికారులు కేసును సిబిఐకు అప్పగిస్తూ తీర్మానం చేశారు. ఇవాళ సిబిఐ అధికారులు హైదరబాదులోని బ్యాంకు ఖాతాల్లో ఉన్న 45కోట్ల రూపాయలను నిలుపుదల చేస్తూ బ్యాంకు ఖాతాను సీజ్ చేశారు.

## నటి హేమకు 14 వరకు రిమాండ్ పొడిగింపు

బెంగళూరు, జూన్ 06 ప్రభాతవార్త ప్రతినిధి

బెంగళూరు రేవ్ పార్టీలో డ్రగ్స్ తీసుకున్న ఆరోపణలపై నటి హేమకు మరో వారం రోజుల పాటు రిమాండ్ పొడిగిస్తూ అనేకల్ జెఎఫ్ఎంసి కోర్టు గురువారం ఆదేశించింది. ఈ కేసులో హేమను బెంగళూరు సిసిబి పోలీసులు ఇప్పటికే అరెస్టు చేశారు. మరింత విచారణ కోసం పోలీసు కస్టడీ పొడిగింపు ఇవ్వాలని కోరటంతో ఆమెను ఈనెల 14 వరకూ రిమాండ్ పొడిగించారు.

## కర్ణాటకలో మంత్రి నాగేంద్ర రాజీనామా

బెంగళూరు, జూన్ 06 ప్రభాతవార్త ప్రతినిధి



మంత్రి బి.నాగేంద్ర

వాల్మీకి ఎస్టీ కార్పొరేషన్ నిధుల అక్రమాల కేసులో మంత్రి బి.నాగేంద్ర గురువారం మంత్రి పదవికి రాజీనామా చేశారు. ఈ మేరకు విధాన సౌధలో జరిగిన విలేకరుల సమావేశంలో తన రాజీనామా గురించి నాగేంద్ర ప్రకటించారు. సర్కార్‌కుచెడ్డ పేరు రాకుండా తాను స్వయం ప్రేరణతో మంత్రి పదవికి రాజీనామా ఇస్తూ నిర్ణయం తీసుకున్నానని చెప్పారు. తనకు అక్రమాలకు సంబంధం లేదన్నారు. వీటిపై సిట్ విచారణ జరుగుతుంది. నాపై వచ్చిన ఆరోపణలు రుజువు కాకపోతే మళ్ళీ మంత్రిగా వస్తానని చెప్పారు. రాజీనామా లేఖను సిఎంకు సమర్పిస్తానని చెప్పారు.

## బాగలకోట ఓటమికి నేనే బాధ్యత వహిస్తా : సంయుక్త పాటిల్

బాగలకోట,జూన్ 6,ప్రభాతవార్త ప్రతినిధి



బాగలకోట కాంగ్రెస్ పరాజిత అభ్యర్థి సంయుక్త పాటిల్.

బాగలకోట లోకసభ ఎన్నికల్లో ఓటమికి తానే బాధ్యత వహిస్తానని పరాజిత కాంగ్రెస్ అభ్యర్థి సంయుక్త పాటిల్ చెప్పారు. ఆమె గురువారం బాగలకోటలో విలేకరులతో మాట్లాడా రు. ఈ జిల్లాలో తన తండ్రి మంత్రి శివాన ంద పాటిల్ ప్రజలకోసం బాగా పనిచేసినా కూడా ఓటర్లు బిజెపికు మద్దతు ఇచ్చి గెలిపించా రు. ఓటర్లను మెప్పించటంతో తాను విఫలం అయ్యానని సంయుక్త చెప్పా రు. ఈ ఓటమికి తానే పూర్తి బాధ్యత వహిస్తానని దీంట్లో తన తండ్రి పాత్ర లేదని చెప్పారు. జిల్లాలో పెద్ద సంఖ్యలో ఉన్న లింగాయత ఓటర్లు బిజెపి జెడిఎస్ వెంట ఉండిపోయి బిజెపిను గెలిపించారు. ఇది తన ఓటమికి కారణమైందని సంయుక్త పాటిల్ విశ్లేషించారు.

## కెపిసిసి అధ్యక్షుడిని భేటిచేసిన సురపుర నూతన ఎంఎల్ఎ

బెంగళూరు,జూన్6,ప్రభాతవార్త ప్రతినిధి



కెపిసిసి అధ్యక్షుడికి కృతజ్ఞతలు చెప్పిన సురపుర ఎంఎల్ఎ.

కర్ణాటకలోని సుర పుర విధానసభకు జరిగిన ఉప ఎన్నిక ల్లో గెలుపొందిన కాంగ్రెస్ యువ అభ్యర్థి రాజా వేణుగో పాల్ నాయక్ గురు వారం బెంగళూరులో కెపిసిసి అధ్యక్షుడు డి కె. శివకుమార్ ను భేటీచేసి కృతజ్ఞతలు తెలియ జేసుకున్నా రు. తన తండ్రి అకాల మరణంతో తాను సురపురకు ఉప ఎన్నికల్లో పోటీ చేయాల్సి వచ్చిందని వేణుగోపాల్ చెప్పాడు. తన తండ్రి అడుగాజాడల్లో పనిచేసి నియోజకవర్గం ప్రజలకు మేలు కలిగేలా సేవలు అందిస్తానని చెప్పారు.

## అత్యాచార ఆరోపణలు ప్రజ్వల్ రేవణ్ణ పోలీసు కస్టడి 10కి పొడిగింపు

బెంగళూరు,జూన్6,ప్రభాతవార్త ప్రతినిధి

వంటమనిషిపైన అత్యాచారం కేసులో హాసన్ మాజీ ఎంపి ప్రజ్వల్ రేవణ్ణ పోలీసు కస్టడిని ఈనెల 10 వరకు పొడిగిస్తూ బెంగళూరు ప్రజాప్రతినిధుల విశేషకోర్టు గురువారం ఆదేశించింది. అశ్లీల విడియోల కేసులో విదేశాలకు పరారైన ప్రజ్వల్ రేవణ్ణను బెంగళూరు అంతర్జాతీయ విమానాశ్రయంలో ఎస్ఐటి పోలీసులు అరెస్టు చేయగా కోర్టు ఇతడిని జూన్ 6వరకు పోలీసు కస్టడికి అప్పగించింది. ఇవాళ ఇతడి కస్టడి వ్యవధి ముగిసిపోవటంతో కోర్టుకు హాజరు పరచగా ఎస్ఐటి అధికారులు మరింత విచారణ కోసం సమయం ఇవ్వాలని మనవి చేయగా న్యాయమూర్తి ఈనెల 10వరకు ప్రజ్వల్ పోలీసు కస్టడిని పొడిగిస్తూ తీర్పు ఇచ్చారు. దీంతో ప్రజ్వల్‌కు మళ్లీ జైలుగతి అయ్యింది.

## మాజీ సిఎం దేవరాజఅరసు సెక్యూలర్ వ్యక్తి : సిఎం సిద్దరామయ్య



మాజీ సిఎం దేవరాజఅరసు విగ్రహానికి పూలు చల్లి గౌరవం సమర్పిస్తున్న సిఎం సిద్దరామయ్య.

బెంగళూరు,జూన్6,ప్రభాతవార్త ప్రతినిధి



కర్ణాటకలో భూసంస్కరణలు అమలుచేసి పేదలకు భూముల ను పంచిన మాజీ సిఎం దేవరాజఅరసు అడుగుజాడల్లో కర్ణాటక ప్రభుత్వం పయనిస్తోందని సిఎం సిద్దరామయ్య చెప్పారు. ఆయన గురువారం విధానసౌధ ఆవరణలోని పశ్చిమద్వారం ముందు ఉన్న మాజీ సిఎం దేవరాజఅరసు విగ్రహానికి పూలమాలలు వేసి సభలో మాట్లాడారు. దేవరాజఅరసు సుణ్యతిథిను పురస్కరించుకుని కర్ణాటక సర్కారు అయనకు ఘనంగా గౌరవాన్ని సూచించింది. అరసు చాలా ముందు చూపున్న నాయకుడు. ఆయన పేదల అభ్యున్నతి కోసం తన జీవితాంతం పనిచేశారు. పేదలకు సామాజిక న్యాయం అందించేందుకు చాలా చట్టాలు చేశారు. దున్నేవానికి భూమి, మైసూరు స్టేట్‌కు కర్ణాటక పేరిట నామకరణం, వెనుకబడిన కులాలకు అన్నింటా రిజర్వేషన్లు చేసి పేదల నాయకుడిగా కీర్తి సంపాదించారని సిద్దరామయ్య గుర్తు చేసుకున్నారు. మైసూరు ప్రాంతంలో దేవరాజ అరసుపాలన పేదల బాగుకోసం జరిగిన పరిపాలన అంటూ కీర్తించారు. దేశంలో కాంగ్రెస్ పార్టీ మాత్రమే సామాజిక న్యాయం అమలుకు కట్టుబడి పనిచేస్తోందన్నారు. కాంగ్రెస్ పాలనలో అందరికి సమాన అవకాశాలు ఇచ్చారని చెప్పారు. మంత్రి నాగేంద్ర పైన ఆరోపణలకు సంబంధించి సదరు మంత్రితో చర్చించానని ఒక ప్రశ్నకు బదులిచ్చారు.

## ఎస్టీ కార్పొరేషన్ నిధుల మళ్లింపు కేసులో మంత్రి నాగేంద్ర స్వచ్ఛందంగా రాజీనామా చేస్తారు

**- ఉపముఖ్యమంత్రి శివకుమార్**



మీడియాతో మాట్లాడుతున్న ఉపముఖ్యమంత్రి డికె.శివకుమార్.

బెంగళూరు,జూన్ 6,ప్రభాతవార్త ప్రతినిధి

వాల్మీకి ఎస్టీ కార్పొరేషన్ నిధుల అక్రమ మళ్లింపు కేసుకు సంబంధించి ఎస్టీ శాఖ మంత్రి బి.నాగేంద్ర స్వచ్ఛందంగా రాజీనామా చేస్తారని ఆయన రాజీనామా సంగతిని సిఎం చూసుకుంటారని ఉపముఖ్యమంత్రి డికె.శివకుమార్ చెప్పారు. ఈ కేసు సిబిఐ చేతికి చేరుకోవటంతో భవిష్యత్తులో కాంగ్రెస్‌పార్టీకి సర్కారుకు చెడ్డపేరు రాకుండా చూసేందుకు మంత్రి నాగేంద్ర స్వయంప్రేరణతో రాజీనామా చేస్తా రన్నారు. నాగేంద్ర ఈ అక్రమాల్లో భాగస్వామి కాలేదు. ఆయన పాత్ర ఉన్నట్లు ఎక్కడా దాఖలాలు లేవు. ఒక అధికారి తన డెత్‌నోట్‌లో మంత్రి పాత్ర ఉందని పేర్కొన్న కారణంతోనే నాగేంద్ర నిందితుడు కాబోరని చెప్పారు. అయినా పార్టీ గౌరవాన్ని నిలబెట్టేందుకు మంత్రి రాజీనామాకు సిద్ధపడుతున్నారని ఒక ప్రశ్నకు బదులిచ్చారు. దేశంలో ఈసారి ఇండియా కూటమికి చెప్పుకోదగినంత మద్దతు లభించింది. మోదీ అక్రమ పాలనతో విసిగి వేసారిన ప్రజలు ఆయన్ని 240 సీట్ల వద్దనే కట్టిపడేశారు. ఇక సంకీర్ణ పాలనతోనే మోదీ తన పరిపాలన ఎలా నెట్టుకొస్తారో చూడాల్సి ఉందని చెప్పారు. ఈ ఎన్నికలు మోదీకి గట్టిగా బుద్ధిచెప్పాయని డికె.శివకుమార్ అన్నారు. కర్ణాటకలో కాంగ్రెస్ పార్టీ 1సీటు నుంచి 9సీట్లు గెలిచి బాగా పనిచేసిందని చెప్పారు. తాము అంచనా వేసిన మేరకు సీట్లు రాలేకపోయినా కాంగ్రెస్ పార్టీ లోక్‌సభ ఎన్నికల్లో మంచి పనితనాన్ని చూపిందని అన్నారు.

## కల్బుర్గి జిల్లాలో వేర్వేరు రోడ్డు ప్రమాదాల్లో ఇరువురు యువకులు మృతి

కల్బుర్గి,జూన్6,ప్రభాతవార్త ప్రతినిధి

కల్బుర్గి జిల్లాలో గురువారం వేకువ జామున జరిగిన రెండు వేర్వేరురోడ్డు ప్రమాదాల్లో ఇరువురు యువకులు మృతి చెందారు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు జిల్లాలోని ఆళంద్ తాలూకా సుంటనూరు వద్ద మోటారు సైకిల్‌పై వేగంగా వెళుతున్న రాజ్‌కుమార్ అనే యువకుడు అదుపుతప్పి రోడ్డుపక్కన కందకంలో పడిపోయి మృతి చెందాడు. మరో సంఘటనలో ఆళంద్ సమీపంలోని కర్ణాటక కేంద్రీయ విశ్వవిద్యాలయం రోడ్డులో మంజునాథ్‌చంద్రకాంత అనే యువకుడు మోటార్ సైకిల్‌పై వెళుతుండగా ఎదురు నుంచి వచ్చిన టెంపో ఢీకొన్ని అక్కడికక్కడే మృతి చెందాడు. ఈమేరకు పోలీసులు కేసులు నమోదు చేసుకున్నారు.

## ఎస్టీ కార్పొరేషన్ నిధుల అక్రమాలు

**- సిఎం రాజీనామాకు బిజెపి డిమాండ్ : గవర్నర్‌కు మనవి**

బెంగళూరు,జూన్6,ప్రభాతవార్త ప్రతినిధి

వాల్మీకి ఎస్టీ కార్పొరేషన్‌లో జరిగిన 187కోట్ల రూపాయల అక్రమాలకు నైతిక బాధ్యత వహిస్తూ కర్ణాటక సిఎం సిద్దరామయ్య వెంటనే రాజీనామా చేయాలని బిజెపి డిమాండ్ చేసింది. బెంగళూరులో గురువారం ఈమేరకు బిజెపి ఎంఎల్ఎలు ప్రతిపక్ష నాయకుడు ఆర్.అశోక్ పార్టీ అధ్యక్షుడు విజయేంద్ర నాయకత్వంలో విధానసౌధ నుంచి రాజ్‌భవన్ వరకు కాలినడకన పాదయాత్ర చేసి గవర్నర్ థావర్‌చంద్ గెహ్లాట్‌కు మనవి పత్రం సమర్పించారు. ఎస్టీ శాఖ మంత్రి నాగేంద్ర ఆదేశాల మేరకు సదరు కార్పొరేషన్ నుంచి భారీ మొత్తంలో నిధులు తెలంగాణలోని హైదరాబాద్ డొల్లబ్యాంకుకు మళ్లించారని ఆరోపించారు. ఈ మొత్తం నగదు అక్రమాలకు నైతిక బాధ్యత వహిస్తూ ముఖ్యమంత్రి సిద్దరామయ్య వెంటనే సిఎం పదవీకు రాజీనామా చేయాలని గవర్నర్ ఆదేశించాలని ప్రతిపక్ష నాయకుడు ఆర్.అశోక్ గవర్నర్‌కు మనవి చేశారు. ముఖ్యమంత్రికి తెలియకుండా ఇంత పెద్దమొత్తంలో ఎస్టీకార్పొరేషన్ నిధులు తెలంగాణకు బదలాయింపు జరిగేవి కావని విజయేంద్ర అన్నారు. సిఎం రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.



గవర్నర్‌కు మనవి పత్రం సమర్పిస్తున్న బిజెపి ప్రతినిధులు

## కర్ణాటక విధానపరిషత్ 11సీట్లకు ఏకగ్రీవంగా ఎన్నిక



కాంగ్రెస్ ఎంఎల్సీ అభ్యర్థులతో సిఎం సిద్దరామయ్య డికె.శివకుమార్

బెంగళూరు,జూన్ 6,ప్రభాతవార్త ప్రతినిధి

కర్ణాటక విధానసభ నుంచి విధానపరిషత్‌కు జరిగే ద్వైవార్షిక ఎన్నికల్లో 11మంది అభ్యర్థులు పోటీ చేయగా వారంతా ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు విధానసభ కార్యదర్శి ఎంకె.విశాలాక్షి గురువారం ప్రకటించారు. ఈమేరకు బెంగళూరు విధానసౌధలో ఆమె మీడియాకు తెలియజేశారు. వాస్తవంగా ఈ 11మంది అభ్యర్థుల ఎన్నికలు 13వ తేదీన జరగాల్సి ఉండగా కాంగ్రెస్‌నుంచి ఏడుగురు బిజెపి నుంచి ముగ్గురు జెడిఎస్ నుంచి ఒక్కరు పోటీ చేయటం వీరిపైన అదనంగా ఎవరూ పోటీకి దిగకపోవటంతో వీరి ఎన్నిక ఏకగ్రీవ మైంది. కాంగ్రెస్ నుంచి మంత్రి ఎన్ఎస్.బోసురాజు, సిఎం తనయుడు డాక్టర్ యతీంద్ర సిద్దరామయ్య, కె.గోవిందరాజు, వసంతకుమార్, బల్కిష్‌బాను, జగదేవ్ గుత్తేదార్, ఐవన్ డిసౌజ ఉంటే బిజెపినుంచి సి.టి.రవి, ఎన్.రవికుమార్, ఎంజి.మూళె అభ్యర్థులు కాగా జెడిఎస్ నుంచి జవరాయి గౌడ పోటీకి నిలబడ్డారు. వీరందరూ ఏకగ్రీవంగా ఎన్నిక కావటంతో ఈనెల 13న ఎన్నిక జరపాల్సిన అవసరం ఉండబోదు. విధానసభ నుంచి ఒక్కో అభ్యర్థిని గెలిపించేందుకు 19నుంచి 21ఓట్లు అవసరమవుతాయి. కాంగ్రెస్ తన ఏడుగురు సభ్యులను బిజెపి తన ముగ్గురు సభ్యులను జెడిఎస్ పార్టీ ఒక్కరిని గెలిపించుకుంది. పోటీ ఏకగ్రీవమైంది. గెలుపొందిన నూతన ఎంఎల్సీలకు సిఎం సిద్దరామయ్య గురువారం అభినందనలు తెలిపారు.

## ప్రజాతీర్పును గౌరవిస్తాం

- కార్యకర్తలు అధైర్య పడకండి అండగా ఉంటా..
- వైఎస్ఆర్‌సిపి కదిరి ఇన్‌చార్జ్ మగ్బుల్ అహ్మద్



మీడియా సమావేశంలో మాట్లాడుతున్న మగ్బుల్ అహ్మద్

కదిరి, జూన్ 6 ప్రభాతవార్త

వైసీపీ కార్యకర్తలు, నాయకులు ఎవరూ అధైర్య పడకండి, గెలుపు ఓటములు సహజం ఎప్పటికీ మీకు అండగా ఉంటానని, వైఎస్ఆర్‌సిపి కదిరి నియోజకవర్గ ఇన్‌చార్జ్ బిఎస్.మగ్బుల్ అహ్మద్ పేర్కొన్నారు. గురువారం స్థానిక పార్టీ కార్యాలయంలో వైఎస్ఆర్‌సిపి కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా కార్యకర్తలను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ.. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు, చేసిన ఘనత మాజీ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికి దక్కిందన్నారు. వైఎస్ఆర్‌సిపి కంచుకోటగా ఉన్న గ్రామాల్లో సైతం టిడిపికి మెజార్టీ ఎలా వచ్చిందని ఓటర్లేప్రశ్నిస్తున్నారు. మా పార్టీ ఓటమికి గల కారణాలను సమీక్షించుకుంటామన్నారు. కార్యకర్తలకు ఏ కష్టం వచ్చినా తనను నేరుగా సంప్రదించ వచ్చని అన్నారు. తనను విజయావకాశాల వరకు తీసుకెళ్లిన ప్రతి ఓటరుకు మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రతి రైతు కచ్చితంగా పంటను సాగు చేయాలి



రైతులతో మాట్లాడుతున్న వ్యవసాయ శాఖ జిల్లా అధికారి

కదిరి, జూన్ 6 ప్రభాతవార్త

ప్రభుత్వం సబ్సిడిపై పంపిణీ చేస్తున్న వేరుశనగ విత్తన కాయలను ప్రతిరైతు తీసుకుని పంటలను సాగు చేసుకోవాలని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి సుబ్బారావు పేర్కొన్నారు. గురువారం తలుపుల మండలంలోని లక్కసముద్రం గ్రామంలో రైతులకు పంపిణీ చేసిన విత్తన కాయలను స్థానిక వ్యవసాయ అధికారి సాగర్‌తో కలిసి పరిశీలించారు. ప్రతి ఒక్క రైతు పంట సాగుతోపాటు ఈ క్రాప్ బుకింగ్ చేసుకోవాలని రైతులకు సూచించారు. వ్యవసాయ అధికారి వెంట స్థానిక సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీసాయినాథుని పల్లకి సేవ

యల్లనూరు, జూన్ 6 ప్రభాతవార్త



మండల కేంద్రంలోని కస్తూరిబా గురుకుల పాఠశాల ఎదురుగా నూతనంగా నిర్మించిన శ్రీషిరిడిసాయిబాబా ఆలయంలో గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం బాబాకు అభిషేకాలు, అర్చనలు తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. మధ్యాహ్నాహారతి, కాకడాహారతి తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు ఆలయానికి చేరుకుని బాబాను దర్శించుకుని పూజలు చేశారు. సాయంత్రం పల్లకి సేవను ఘనంగా నిర్వహించారు. హాజరైన భక్తులకు ఆలయ నిర్వాహకులు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు.


## బెళగావి జిల్లాలో వ్యక్తుల మధ్య గొడవ

**- ఒకరికి కత్తిపోట్లు మృతి**

బెళగావి,జూన్6,ప్రభాతవార్త ప్రతినిధి

బెళగావిజిల్లా యరగట్టితాలూకా నుగ్గానట్టి గ్రామంలో గురువారం ఉదయం ఇరువురు వ్యక్తుల మధ్య మాటామాటా పెరిగి గొడవకు దారితీయగా ఒక వ్యక్తికి కత్తిపోట్లుకు గురై మృతి చెందిన సమాచారం అందింది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు నుగ్గానట్టి గ్రామంలో బసవరాజ్ అనే వ్యక్తి మరొకనితో గొడవ పడ్డాడు. ఇది తీవ్ర ఘర్షణగా మారి ప్రత్యర్థి కత్తితో దాడిచేసేవరకు పరిస్థితి వెళ్లింది. బసవరాజ్‌తో గొడవకు దిగిన వ్యక్తి అతడిని కత్తితో ఛాతీ పైన వెన్ను పైన పొడిచి పరారయ్యాడు. తీవ్ర రక్తస్రావంతో బసవరాజు అక్కడికక్కడె మృతి చెందాడు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దుండగుడి కోసం గాలిస్తున్నారు.

## వాస్తవానికి దగ్గరగా ముగ్గురు యోధుల ప్రదేశ్ సర్వే



సమావేశంలో మాట్లాడుతున్న ఆర్‌విఎల్ నాయుడు

ఓబుళదేవరచెరువు, జూన్ 6, ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్‌లో ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో సీనియర్ జర్నలిస్టు, ముద్ర బ్యాంకు ఛైర్మెన్, సామాజిక సేవా తత్పరుడు తిప్పనేని రామదాసప్పనాయుడు ఆధ్వర్యంలో నిర్వహించిన ముగ్గురు యోధుల ప్రదేశ్ సర్వే వాస్తవానికి దగ్గరగా ఉందని నియోజకవర్గ పాలఏకిరి సంఘం అధ్యక్షుడు రాసినేని లక్ష్మినరసింహనాయుడు స్పష్టం చేశారు. గురువారం మండల కేంద్రంలోని శ్రీ అభయాంజనేయస్వామి ఆలయం వద్ద ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... సర్వేలోని పలు అంశాలను విషదీకరించారు. రాష్ట్రంలోని 175 నియోజకవర్గాల్లో పలు శాంపిల్ స ను సేకరించి వైసిపికి 15 ఎమ్మెల్యే స్థానాలకు పరిమితం అవుతుందని రామదాసప్పనాయుడు ముగ్గురు యోధుల ప్రదేశ్ పుస్తకం ద్వారా ప్రజలకు తెలియచేశారన్నారు. 2019లో జరిగిన ఎన్నికల్లో వైసిపికి 151 ఎమ్మెల్యే స్థానాలు, 22 పార్లమెంట్ స్థానాలు వస్తాయని చెప్పారన్నారు. సిఎం జగన్‌మోహన్‌రెడ్డిపై అన్ని వర్గాలు అసంతృప్తిగా ఉన్నట్లు ప్రజలు స్పష్టం చేశారన్నారు. టిడిపి, వైసిపికి 40 శాతం ఉందని అయితే 20 శాతం తటస్థులు ఎటువైపు నెగ్గితే అటు వైపు విజయం ఉంటుందని ముగ్గురు యోధుల సర్వేలో వివరించారన్నారు. రచయిత తిప్పనేని రామదాసప్పనాయుడు ఆధ్వర్యంలో అనేక సామాజిక సేవలు అందిచడం జరుగుతోందన్నారు. గత మూడు దశాబ్దాలుగా సమాజంలో నెలకొన్న అనేక రుగ్మతలపై రచయితగా, జర్నలిస్టుగా అనేక వ్యాసాలు, పుస్తకాలు రచనలపై హైకోర్టు, సుప్రీంకోర్టు న్యాయమూర్తులు సైతం ప్రశంసించారన్నారు.

## సాంకేతికతో తప్పిపోయిన వ్యక్తిని గుర్తించిన పోలీసులు

ఓబుళదేవరచెరువు, జూన్ 6, ప్రభాతవార్త



షామీర్‌బాష (ఫైల్ ఫోటో)

క్రిమినల్ ఇంటెలిజన్స్ క్రిమినల్ సిస్టమ్ సహకారంతో మండల కేంద్రానికి చెందిన షామీర్ బాష అను వ్యక్తి ఆచూకిని ఓడిసి పోలీసులు గుర్తించారు. ఇందుకు సంబంధించి నల్లమాడ సిఐ రాజేంద్రనాథ్‌యాదవ్, ఎస్సై వంశీకృష్ణలు గురువారం సంయుక్త ప్రకటనను విడుదల చేశారు. మండల కేంద్రానికి చెందిన చాంద్‌బీ, బాబావలిల కుమారు షామీర్ బాష 2022 సంవత్సరం ఏప్రిల్ 27వ తేదీన ఓడిసి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారన్నారు. మిస్సింగ్ కేసు నమోదు చేసి అనేక ప్రాంతాల్లో ఇతని అచూకి కోసం గాలింపు చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. క్రిమినల్ ఇంటెలిజన్స్ క్రిమినల్ సిస్టమ్ సహకారంతో చిలమత్తూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో రిపోర్ట్ అయిన క్రైమ్ నెంబర్ 77/2022 కేసులో గుర్తు తెలియని వాహనం ఢీ కొట్టగా మృతి చెందిన వ్యక్తి పోటోలు పరిశీలించగా షామీర్‌బాష అయి ఉంటాడని అనుమానించామన్నారు. తల్లిదండ్రుల సహకారంతో మృతిచెందిన వ్యక్తి షామీర్‌బాష అని ధృవీకరించడం జరిగిందని పేర్కొనా న్నరు. సాంకేతికతతో తప్పిపోయిన వ్యక్తిని గుర్తించిన ఎస్సై వంశీకృష్ణ, సిబ్బందిని ఎస్పీ ఎస్‌వి మాధవరెడ్డి, పుట్టపర్తి డిఎస్పీ వాసుదేవన్‌లు అభినందించారు.

## బీజేపి కార్యకర్తల సమావేశం



బీజేపి నాయకులకు సన్మానిస్తున్న ఓబిసి జిల్లా కార్యదర్శి జెరిపిటి శంకర్

నల్లచెరువు, జూన్ 6, ప్రభాతవార్త:



మండల పరిధిలోని కె.పూలకుంట రోడ్డులో ఓబిసి జిల్లా కార్యదర్శి జెరిపిటి శంకర్ నివాసంలో గురువారం నల్లచెరువు మండలంలోని జిల్లా మైనార్టీ అధ్యక్షులు బార్ ఇంతియాజ్ అహమ్మద్, బిజేపి రాష్ట్ర నేషనల్ రైల్వే బోర్డు మెంబర్ గంగాధర్, సిటి ఆంజినేయులు, యువ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు మిట్ట వంశీకృష్ణ, కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు సెమీవుల్లా ఆద్వర్యంలో బీజేపి కార్యకర్తల సమావేశం నిర్వహించారు. బీజేపి సీనియర్ నాయకులకు ఓబిసి జిల్లా కార్యదర్శి ఆహ్వానించి దుశ్శాలువతో సన్మానించి మిఠాయిలు తినిపించారు. ఈ సందర్భంగా మైనార్టీ అధ్యక్షులు బార్ ఇంతియాజ్ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా మరియు రాష్ట్ర, కదిరి నియోజకవర్గంలోని బిజేపి, టిడిపి, జనసేన ఎన్‌డిఏ కూటమిలు అత్యధిక మెజార్టీ రావడంతో బీజేపిపార్టీకి అత్యధిక సీట్లు రావడంతో పార్టీ బలోపేతానికి కార్యకర్తలు, నాయకులు ప్రతి ఒక్కరూ కృషి చేసి ప్రజల్లో చైతన్యం రావడానికి కారణం ఎంతైనా ఉందన్నారు. బీజేపి పార్టీ చెప్పిన పథకాలు అన్ని అమలు చేస్తుందని తెలిపారు. సమావేశంలో రామానుజులు,ధర్మశీన, రమణ, రవీ, ఆనందు, వేణుగోపాల్, కుళ్ళాయప్ప, అక్కులప్ప, జగదీష్, చంద్ర తదితర కార్యకర్తలు పాల్గొన్నారు.

## మొక్కల పెంపకంతోనే పర్యావరణ పరిరక్షణ సాధ్యం

**- పెన్నా సిమెంట్స్ చీఫ్ జనరల్ మేనేజర్ పివి క్రిష్ణయ్యయాదవ్**



మొక్క నాటుతున్న దృశ్యం

తాడిపత్రిరూరల్, జూన్ 6 ప్రభాతవార్త

మొక్కల పెంపకంతోనే పర్యావరణ పరిరక్షణ సాధ్యమని పెన్నాసిమెంట్స్ చీఫ్ జనరల్ మేనేజర్ పివి క్రిష్ణయ్యయాదవ్ పేర్కొన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని మండలంలోని తలారిచెరువు గ్రామ సమీపంలోని పెన్నాసిమెంట్స్‌లో గురువారం చీఫ్ జనరల్ మేనేజర్ పివి క్రిష్ణయ్యయాదవ్ ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఫ్యాక్టరీ ఆవరణలో దాదాపు 300 మొక్కలు నాటారు. అనంతరం చీఫ్ జనరల్ మేనేజర్ పివి క్రిష్ణయ్యయాదవ్ మాట్లాడుతూ మొక్కల పెంపకంతోనే పర్యావరణ పరిరక్షణ సాధ్యమవుతుందని మానవుని మనుగడకు వృక్షాలే ఆధారమని ప్రతి ఒక్కరు మొక్కలను నాటి వాటిని పరిరక్షించాలన్నారు. అనంతరం పర్యావరణ వ్యవస్థ పునరుద్ధరణ ప్రాధాన్యత గురించి ఆయన తెలియచేశారు. ఈ కార్యక్రమంలో మైన్స్ మేనేజర్ రామకృష్ణారెడ్డి, కంపెనీ ఉన్నత ఉద్యోగులు రాంప్రసాద్, రవీందర్‌రెడ్డి, సుధాకర్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి, జయకృష్ణ, మహేశ్వరరెడ్డి, పరిశ్రమ సిబ్బంది పాల్గొన్నారు.

# ఎంపి, ఎమ్మెల్యేలకు శుభాకాంక్షలు తెలిపిన మేక చంద్రబాబు

## - గజమాలతో సత్కరించిన బిసి నాయకులు

అనంతపురం కల్చరల్, జూన్ 6 ప్రభాతవార్త

అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మినారాయణ, అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్‌లను బెస్త సేవా సంఘం గౌవాధ్యక్షులు, టిడిపి సీనియర్ నాయకులు మేక చంద్రబాబు మర్యాదపూర్వ కంగా కలిసి పుష్పగుచ్చాలు అందజేశారు. బిసి సంఘం ఆధ్వర్యంలో ఎంపి, ఎమ్మెల్యేలుగా గెలుపొందిన అంబికా లక్ష్మినారాయణ, దగ్గుపాటి ప్రసాద్‌లను గజమాలతో సత్కరించారు. అనంతరం కేక్‌కట్ చేసి మిఠాయిలు తినిపిం చారు. ఈ సందర్భంగా మేక చంద్రబాబు మాట్లాడుతూ.. రాష్ట్రంలో రాక్షస పాలనను అంతమొందించి, మెజార్టీలతో టిడిపి అభ్యర్థులను గెలిపించిన రాష్ట్ర ప్రజలకు కృతజ్ఞతలు తెలియజేస్తూ.. గెలుపొందిన అభ్యర్థులకు శుభా కాంక్షలు తెలియజేస్తున్నా మన్నారు. కార్యక్ర మం లో టిడిపి సీనియర్ నాయకులు ఉప్పర శ్రీని వాసులు, బిసి సంక్షేమ సంఘం రాయలసీమ యువజన అధ్యక్షులు, తె లుగు యువత మాజీ అధికార ప్రతినిధి జశ్వంత్ వ్యాస్, జనసేన నగర ప్రధాన కార్యదర్శి ఇమామ్ హుస్సేన్, కార్తిక్ రాయల్, బికెఎస్ నరేష్ వాల్మీకి, బెస్త అశోక్, జగదీష్ రాయల్, పవన్, అనిల్, ఉప్పర మనోజ్, విజయ్, నూర్, జిలాన్, జనసేన నాయకులు సాగర్, భార్గవ్, జగన్ తదితరులు పాల్గొన్నారు.



శుభాకాంక్షలు తెలియజేస్తున్న దృశ్యం

# అంబికాకు వెల్లువెత్తిన అభినందనలు

తాడిపత్రి, జూన్6, ప్రభాతవార్తః అనంతపురం లోక్‌సభ స్థానానికి తెదేపా తరపున ఎంపీగా ఎన్నికైన అంబికా లక్ష్మినారాయణను అనంతపురంలో కలిసిన తాడిపత్రికి చెందిన కులసంఘాల నాయకులు ప్రత్యేక అభినందనలు తెలిపారు. వాల్మీకి సంఘం తరపున గుజ్జల బాల సుంకయ్య ఆధ్వర్యంలో లక్షుంపల్లికి చెం దిన సుమంత్ కుమార్, రమణ మూర్తి, రాజశేఖ ర్, రామానాయుడు, తలారి కుమార్ తదితర వాల్మీకి యువకులు ఆయనను కలిసి ఎంపీగా మంచి మెజారి టీతో గెలుపొందడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. అలా గే ఈ సార్వత్రిక ఎన్నికల్లో తాడిపత్రి శాసనసభ అ భ్యర్థి జేసీ అస్మిత్‌రెడ్డి, అనంతపురం లోక్‌సభ అభ్యర్థి అంబికా లక్ష్మినారా యణలకు మద్దతుగా యాడికి మండలంలో విస్తృత ప్రచారం చేసిన ఎమ్మార్పీ ఎస్ నాయకులు పుల్లయ్య, రాజారత్నం, నరసింహులు, సూరి తదితరులు కూడా అంబికా లక్ష్మినారా యణను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. తమ గెలుపుకు బాగా సహకరించిన వీరికి ఎంపీ అంబికా లక్ష్మినారాయణ ప్రత్యేక అభి నందనలు తెలియజేశారు.



అంబికా లక్ష్మినారాయణకు వాల్మీకుల అభినందనలు



ఎంపీగా ఎన్నికైన అంబికాకు శుభాకాంక్షలు చెబుతున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

# 4 దశాబ్దాల మా తాత కల నెరవేరింది...ఎమ్మెల్యే బండారు శ్రావణీశ్రీ

బుక్కరాయసముద్రం జూన్ 6 ప్రభాతవార్త

4 దశాబ్దాల మా తాత బండారు నారాయణస్వామి కల నెరవేరిందని శింగనమల నియోజకవర్గం ఎమ్మెల్యే బండారు శ్రావణీశ్రీ అన్నారు. రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ ఇంత ఘన విజయం సాధించడంలో నేను ఒక భాగం కావడం 20 24 సాధారణ ఎన్నికల్లో నాగెలుపు తరువాత మా కుటుంబ సభ్యలతో కలసి బుక్కరాయసముద్రం మండల పరిదిలోని శిద్దరాంపురం గ్రామంలోని మా తాత కీర్తిశేషులు బండారు నారా యణ స్వామి సమాది వద్ద నివాళులర్పించి ఆయన ఆశీ ర్వాదం తీ సుకోవడం జరిగిందన్నారు. నన్ను ఆదరించి నాకు ఈ ఘన విజయాన్ని అందించిన శింగనమల నియోజకవర్గం ప్రజలందరికి, నా గెలుపుకోసం కష్టపడిన టిడిపి, జనసేన, బీజేపీ, నాయకులకు, కార్యకర్తలకు, యువతకి, శ్రేయోభిలాషులకు ప్రతి ఒక్కరికి హృదయ పూర్వక ధన్యవాధాలు. శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణీశ్రీ ఘన విజయం సాధించ దంతో ఆమె ఇంటివద్ద బాణాసంచా కాల్చి పార్టీ శ్రేణులు, మహిళలు, అభిమానులు సంబ రాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో వారి కుటుంబ సభ్యలతోపాటు టిడిపి, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



సమాదివద్ద నివాళలు అర్పిస్తున్న ఎమ్మెల్యే బండారు శ్రావణీశ్రీ,



గజమాలతో సత్కరిస్తున్న నాయకులు

# బాల్యవివాహాల రహిత రెవిన్యూ డివిజన్‌గా పుట్టపర్తి తీర్చిదిద్దాలి - అర్డీఓ భాగ్యరేఖ

సత్యసాయిజిల్లా (వైద్యం) జూన్ 06 ప్రభాతవార్త ప్రతినిధి

మహిళాభివృద్ధి శిశుసంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఒక్కరోజు రెవిన్యూ డివిజనల్ స్థాయిలో బాల్య వివాహాల నిరోధక చట్టం మరియు ఆంధ్రప్రదేశ్ బాల్యవివాహాల నియమ నిబంధనలు గురించి డివిజన్ స్థాయి అధికారులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అధ్య క్షులుగా ఐసిడిఎస్ పిడి లక్ష్మికుమారి ముఖ్యఅతిధిగా ఆర్డీఓ భాగ్యరేఖ మాట్లాడుతూ బాల్య వివాహాల నిరోధక చట్టం 2006 ప్రకారం డివిజనల్ స్థాయి నుండి గ్రామస్థాయి వరకు బాల్య వివాహల నిరోధక అధికారులను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం జీవో ఎంఎస్ నెంబర్ 13 నియమించడం జరిగిందని ప్రతి ఒక్క గ్రామవలో కౌమార దశకు వచ్చిన బాలికలందరిని గ్రామస్థాయి బాల్య వివాహ నిరోధక అధికారులు ఒక్కరైనా మహిళా పోలీస్ వారిని క్రమముగా కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగే అనర్ధాలను వారిక తెలియచేయా లన్నారు. బాల్య వివాహలు జరుగుతాయన్న సమాచారం అందిన వెంటనే బాల్యవివాహ నిరోధక అధికారులకు తెలియజేయాలి. ముఖ్యంగా ఒక బాలిక చదువు ఆ ఇంటికి వెలుగును నింపుతుంది అమ్మాయిలు అనుకుంటే సాధించగలరని పేర్కొన్నారు. డిఎస్పివాసుదేవన్ మాట్లాడుతూ బాల్య వివాహలు జరుగున్నాయన్న సమాచారాన్ని మండల స్థాయిలో పోలీస్ అధికా రులకు తెలియ జేయాలని లేదా బాల్య వివాహాలు జరుగుతుందన్న సమాచారి పోలీస్ అధికారులకు ఇస్తే వారు కూడా గ్రామస్థాయిలోకొచ్చి వారి తల్లిదండ్రులకు అందరికి అధికారుల సమన్వయంతో బాల్య వివాహాల వల్ల జరిగే అనర్ధాలను ఆ కుటుంబానికి తెలియజేయడానికి పోలీస్ డిపార్ట్మెంట్ ముందంజలో ఉంటుందని తెలయజేశారు. అంతేకాకుండా బాల్యవివాహం జరిగి ందని సమాచారం పోలీస్‌కి అందించినారంటే వారి పైన ఎఫ్ఐఆర్ బుక్ చేసి వారిని సైతం జైలుకు పంపించడానికి సిద్దంగా ఉన్నామని కంఠపదంతో తెలియజేశారు. ఐసిడిఎస్ పిడి ఎస్ లక్ష్మికుమారి మాట్లాడుతూ బాల్య వివాహాల నిరోధక చట్టం ప్రకారం రెవెన్యూ డివిజనల్ స్థాయి నుంచి గ్రామస్థాయి వరకు అధికారులను నియమించడం జరిగింది బాల్య వివాహాలు జరుగుతున్నాయని సమాచారం చైల్డ్ హెల్ప్ లైన్ 1098 లేదా 181 కు సమాచారం ఇవ్వాలని తెలియజేశారు. బాల్య వివాహాల నిరొధక చట్టప్రకారం మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖతో పాటు రెవిన్యే పోలీస్ పంచాయి తీరాజ్ మరియు స్వచ్ఛంధ సంస్థల సహకారంతో బాల్య వివాహాలను నిరోధించాలని తెలియజేశారు. వీటితో పాటు బాల్యవివాహాల నిరోధక చట్టం ఆంధ్రప్రదేశ్ బాల్యవివాహాల నియమ నిబంధనల పైన డిసిపిఓ మహేష్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ చేయడం జరిగింది. బాలల పైన లైంగిక దాడులు గురించి పిపిటి రూపంలో తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రెవెన్యూ డివిజన్ పరిధిలోని తహసిల్దార్లు మండల డెవలప్మెండ్ ఆఫీసర్లు సిడిపిఓలు గాయత్రి, అనురాధ, వరలక్ష్మి, జిల్లా బాలల సమితి పరిరక్షణ అధికారులు నాగలక్ష్మి, మురళి, అధికారులు, పంచాయితీ సెక్రటరీలు మహిళా పోలీసులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఆర్డీఓ భాగ్యరేఖ



సమావేశానికి హాజరైన అధికారులు

# కాంప్లిమెంటరీ ఫీడింగ్ డే

అనంతపురం కల్చరల్, జూన్ 6 ప్రభాతవార్త

అనంతపురం రూరల్ ప్రాజెక్టు పరిధిలోని ఆకుతోటపల్లి అంగన్వాడీ కేంద్రం 3 లో కాంప్లిమెంటరీ ఫీడింగ్ డే ( అదనపు ఆహారం) ప్రోగ్రాం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పిడి శ్రీదేవి, సిడిపిఒ ధనలక్ష్మి హాజరయ్యారు. గర్భవతులు, బాలింతలు, 6 నెలలు పూర్తి అయి 2 సంవత్సరాల లోపు పిల్లలకు ఇవ్వాల్సిన పౌష్టికాహారం గురించి అవగాహన కల్పించారు. ఈ అదనపు ఆహారం ప్రోగ్రాంలో భాగంగా గర్భవతిగా నమోదయినప్పటి నుంచి ఆకుకూ రలు, కూం´గాయలు, పండ్లు, చిరుధాన్యాలతో కూడిన మంచి విటమిన్స్, ప్రోటీన్స్ ఉన్న సమతుల్య ఆహారం తీసుకో వాలని, ప్రతినెల క్రమం తప్పకుండా తమ బిడ్డలకు బరువు, ఎత్తు తీయించుకోవాలని తల్లులకు వారు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్లు, అంగన్వాడీ వర్కర్స్, హెల్పర్స్, తల్లులు హాజరయ్యారు.





తల్లుకు అవగాహన కల్పిస్తున్న పీడీ, సిడిపిఓ

# మనోనిబ్బరం కోల్పోవద్దు.. మళ్లీ అధికారంలోకి వస్తాం

## - ప్రజలకు మంచి చేయండి.. పార్టీ శ్రేణులపై దాడులను అడ్డుకోండి - తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి

అనంతపురం సిటీ, జూన్ 6 ప్రభాతవార్త

ఎన్నికలలో గెలుపు, ఓటములు సహజమని ఎవరూ మనోధైర్యాన్ని కోల్పోవద్దని మరోమారు రాష్ట్రంలో అధికారంలోకి వస్తామని పార్టీ శ్రేణులకు రాప్తాడు మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి భరోసా ఇచ్చారు. జిల్లా వైకాపా కార్యాలయంలో మాజీ ఎంపి గోరంట్ల మాధవ్‌తో కలిసి తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి గురువారం విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. టిడిపిపై ప్రజలు పెట్టిన నమ్మకాన్ని నిలుపుకునేలా పరిపాలన చేస్తా రని ఆకాంక్షిస్తున్నామన్నారు. టిడిపి ఆచరణ సాధ్యం కాని హామీలను ఇచ్చి అధికారంలోకి వచ్చిందని, ఆరు నెలల్లో వారి నిజస్వరూపం ఏమిటో ప్రజలకు తెలుస్తుందన్నారు. టిడిపి నేతలు గెలుపుపై ఉత్సాహంతో వారి నిజస్వరూపం బయట పెట్టడం వల్లనే కౌంటింగ్ జరిగిన నాలుగు గంటల తర్వాత రాప్తాడు నియోజకవర్గ వ్యాప్తంగా 27 సంఘటనలు జరిగాయని, వ్యక్తులపై దాడులు, ఆస్తుల విధ్వంసం, వైఎస్ఆర్ విగ్రహాల ధ్వంసం వంటి సంఘటనలకు పాల్పడ్డారని, ప్రజలు అధికారం ఇచ్చింది మేలు చేయడానికి తప్ప, ప్రతిపక్ష పార్టీలపై దాడులు చేసేందుకు కాదని గుర్తుంచుకోవాలన్నారు. టిడిపి నేతల దౌర్జన్యాలు, అరాచకాలు పెరిగిపోతే ప్రజలే తిరగబడతారని హెచ్చరించారు. ప్రజలలో వ్యతిరేకత, మీరిచ్చిన హామీలను నమ్మో ప్రజలు ఓట్లు వేశారని, మీ గెలుపు వాపు మాత్రమేనని గుర్తుంచుకోవాలన్నారు. గతంలో వైసీపీ అధికారంలోకి రాగానే ఎక్కడ దాడులు దౌర్జన్యాలు వద్దని శాంతియుతంగా జీవిద్దామని, పార్టీ శ్రేణులకు తాము పిలుపు నివ్వడం వల్లే ఐదేళ్లపాటు నియోజకవర్గంలో ప్రశాంతత ఉందన్నారు. నేడు అందుకు భిన్నంగా టిడిపి శ్రేణులు దాడులు, దౌర్జన్యాలు చేస్తుటే పరిటాల సునీతకానీ, ఆ పార్టీ జిల్లా నేతలు కానీ వాటిని నిలువరించే ప్రయత్నం చేయడం లేదని ఆరోపించారు. కార్యకర్తల వెంట జిల్లాలోని 14 నియోజకవర్గాల నేతలు ఉన్నారని, ఎవరై అధైర్య పడవద్దని సూచించారు. కార్యకర్తలపై దాడులు జరిగితే పోలీసులతోపాటు తనకు కూడా పేపర్‌పై రాసి అందించాలని, పోలీసులు స్పందిస్తా రని పోలీసులతో న్యాయం జరగకపోతే న్యాయ దేవత తలుపు తడదామని భరోసా ఇచ్చారు. ఇప్పటికైనా టిడిపి నేతలు దౌర్జన్యాలు మానుకుని ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేసేలా చూడాలన్నారు. అంతేకాకుండా ము ఖ్యమంత్రి వైఎస్. జగన్ మోహ న్‌రెడ్డి పేదలకు నేరుగా రూ. 2.69 వేల కోట్లు జమ చేశారని, అయినా ప్రజలు ఓడించారన్న భావనను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు నరేం ద్రమోదీ చంద్రబా బుతో కలిసి కుట్రపన్ని వైసీపీని ఓడించా రన్నారు. తద్వారా దేశంలో ఏ రాష్ట్ర ంలో కూడా సంక్షేమ పథకాలు అమలు కాకుండా ఆ నిధులను స్వాహా చేసే ప్రయత్నం ఇందులో భాగగానే కుట్రకు పాల్పడ్డారన్నారు. చంద్రబాబు కూడా ఇచ్చిన హామీలను అమలు చేయడని, అమరావతి అభజవృద్ధి పేరిట దోపిడి చేసే ప్రయత్నం చేస్తారని స్పష్టం చేశారు. అన్ని వర్గాల ప్రజలతో పాటు ఉద్యోగులకు, నిరుద్యోగుకలు ఇచ్చిన హామీలను ఆరు నెలల్లోపు అమలు చేస్తారేమో వేచి చూద్దామని పిలుపునిచ్చారు. ఆరు నెలలపాటు పార్టీ శ్రేణులు సమన్వయం పాటించాలని, గతంలో కూడా ఆచరణ సాధ్యం కాని హామీలను ఇవ్వడం వల్లే 2015 నుంచి ప్రజల్లో తిరుగుబాటు మొదలై వైసీపీకి బ్రహ్మరథం పట్టారని, మరోమారు 2025లోనే ప్రజల నుంచి తిరుగుబాటు మొదలై వైసీపీ వెంట ప్రజలు నడుస్తారని ధీమా వ్యక్తం చేశారు. జగన్ కోసం ప్రాణాలు ఇచ్చేందుకు తాను సిద్ధమని, మేమంతా జగన్ వెంట నడుస్తాం.. ప్రజలంతా వైసీపీ వెంట నిలుద్దామని పిలుపునిచ్చారు. సమావేశంలో పలువురు నేతలు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి

# కాలవ గెలుపుకు తమ్ముళ్ల సంబరాలు...

డి.హీరేహాళ్, జూన్ 06 ప్రభాతవార్త:

రాయదుర్గం నియోజకవర్గంలో ఎన్డీఏ కూటమి అభ్యర్థిగా తెలుగుదేశం తరుపున బరిలో నిలిచి అఖండ విజయం సాధించిన ఎమ్మెల్యే అభ్యర్థి కాలవ శ్రీనివాసులుకు సంఘీభావంగా తమ్ముళ్లు సంబరాలు జరుపుకుంటున్నారు. గురువారం డి.హీరేహాళ్ మండలంలో పలు గ్రామాల్లో తెలుగు తమ్ముళ్లు మండల స్థాయి నాయకుల ఆధ్వర్యంలో గ్రామాల్లో ఊరేగింపులు చేస్తూ సంబరాలు చేసుకున్నారు. ఈ నేపథ్యంలో కాదలూరు పంచాయితీ పరిధి లోని బాదనహాళ్ గ్రామంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, మద్దతుదారులు, అభిమానులు తెదేపా మండల కన్వీనర్ హనుమంతరెడ్డి, మండల బూత్ కన్వీనర్ పాటిల్ మోహన్‌రెడ్డిలను వారు సన్మానించి ఊరేగింపు చేశారు. రాయదుర్గం నియోజకవర్గంతో పాటు రాష్ట్ర మొత్తం ఎన్డీఏ కూటమి స్వీట్ చేయడంతో తమ్ముళ్లు జేజేలే పలుకుతూ నినాదాలు చేస్తూ కేకులు కట్‌చేసి మిఠాయిలు పంచుకున్నారు. ఈ సందర్భంగా డి.హీరేహాళ్ మండల కేంద్రంలోని శివలింగ తాత మఠం ఆవరణలో తెదేపా జిల్లా ఉపాధ్యక్షుడు నాగల్లి రాజు, తెదేపా నాయకుడు శ్రీరాములును వివిధ గ్రామాలకు చెందిన తెలుగు తమ్ముళ్లు పూలమాలలు శాలువాలతో సన్మా నించారు. మండల పరిధిలోని హెచ్.సిద్దాపురంకు చెందిన తెలు గుదేశం నాయకులు, కార్యకర్తలు జింకల మారెన్న, రాజశేఖర్ తదితరులు సన్మా నించారు. లింగం మనహళ్లి గ్రామానికి చెందిన కుమార్, జాజరకల్లుకు చెం దిన భీమరెడ్డి, డి.హీరేహాళ్‌కు చెందిన తెదేపా మండల మాజీ కన్వీనర్ మా కాసి వెంకటశులు, తెదేపా నాయకులు శెట్టి తిప్పేస్వామి, ఫోటో శ్రీనివాసు లు, కనిగిరి వన్నూరుస్వామి, నల్లయ్య, బసవ రాజు, గంట వెంకటేశులు, దేవేంద్ర, గంట వెంకటేశులు, చిదానంద తదితరులు సన్మానించారు. సన్మాన కార్యక్రమంలో పాల్గొన్న తెలుగు తమ్ముళ్లు, అభిమానులు, మద్దతుదారులకు నాగల్లి కుటుం బ సభ్యులు భోజన సౌక´ర్యాలు కల్పించారు. ఓబుళాపురం గ్రామంలో మం డల కన్వీనర్ హను మంతరెడ్డి తోపాటు ఆ గ్రామ బూత్ కమిటి కన్వీనర్ శోమన్నగౌడలను గ్రామానికి చెందిన తెదేపా నాయకులు మాజీ ఎంపిటిసి రాజు, దివ్యాంగుల విభాగం నాయకుడు వన్నూరుస్వామి, కోటి బసవరాజు, సోషల్ మీడియా మంజునాథ, రామా తదితరులు సన్మానించారు.



బాదనహాళ్‌లో సంబరాలు జరుపుకుంటున్న తమ్ముళ్లు



తెదేపా జిల్లా ఉపాధ్యక్షుడు నాగల్లి రాజును సన్మానిస్తున్న తెదేపా తమ్ముళ్లు



ఓబులాపురంలో మండల కన్వీనర్, బూత్ కమిటి కన్వీనర్‌లను సన్మానిస్తున్న తమ్ముకు

# ఓర్పు నేర్పుతో చదువు నేర్పించండి

## - ఉపాధ్యాయులకు జిల్లా విద్యాశాఖ అధికారి బి.వరలక్ష్మి సూచన





శిక్షణ కార్యక్రమంలో మాట్లాడుతున్న బి.వరలక్ష్మి

అనంతపురం న్యూటౌన్, జూన్ 6 ప్రభాతవార్త

ఒకటి, రెండు తరగతులు బోధించే ఉపాధ్యాయులు పిల్లలకు అర్థమయ్యేలాగా సులభంగా ఎలా బోధించవచ్చు అనే అంశంపై మండలానికి ముగ్గురు ఉపాధ్యాయులు చొప్పున 93 మంది ఉపాధ్యాయులకు రెండు రోజుల శిక్షణ కార్యక్రమం ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల, అనంతపురంలో గురువారం ప్రారంభమైంది. ఈ శిక్షణ కార్యక్రమాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా విద్యాశాఖ అధికారి కొద్దిసేపు ఉపాధ్యాయులతోపాటు బెంచీలో కూర్చుని రిసోర్స్ పర్సన్స్ చెబుతున్న విషయాన్ని శ్రద్ధగా ఆలకించారు. ఒకటి రెండు తరగతులు బోధించే ఉపాధ్యాయులు ఓర్పు నేర్పుతో చిన్న పిల్లలకు విద్యను నేర్పించాలని డిఇఓ అన్నారు. చిన్న పిల్లలను తన స్వంత పిల్లలుగా భావించి విద్యను నేర్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో బుక్కరాయసముద్రం మండల విద్యాధికారి 2 లింగానాయక్, సమగ్ర శిక్ష ఏఎంఓ చంద్రశేఖర్‌రెడ్డి అసిస్టెంట్ ఏఎంఓలు చంద్రమోహన్‌రెడ్డి, మాధవరెడ్డి రిసోర్స్ పర్సన్‌లు, టీచర్‌లు పాల్గొన్నారు.

# సీనియర్ పురుషుల హాకీ జట్ల ఎంపిక పోటీలు

ధర్మవరం, జూన్ 6 ప్రభాతవార్త

ధర్మవరం హై స్కూల్ ఆట మైదానంలో శనివారం ఉదయం 9 గంటలకు సత్యసాయి జిల్లా సీనియర్ పురుషుల హాకీ జట్ల ఎంపికలు జరగనున్నట్లు హాకీ ఆంధ్రప్రదేశ్ వైస్ ప్రెసిడెంట్, హాకీ శ్రీ సత్యసాయి జిల్లా అసోషియేషన్ సెక్రెటరీ బి.సూర్యప్రకాష్ తెలియజేశారు. ఇక్కడ ఎంపికైన సీనియర్ పురుషుల జట్టు హాకీ ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యంలో జూన్ 27వ తేది నుంచి 30వ తేది వరకు ధర్మవరంలో నిర్వహించే సీనియర్ హాకీ పోటీల్లో పాల్గొంటుందని, ఈ ఎంపిక పోటీలలో పాల్గొనబోవు సీనియర్ క్రీడాకారులు 01-01-1995 తర్వాత జన్మించి ఉండాలని, క్రీడాకారులు తమవెంట ఆధార్ కార్డు, బర్త్ సర్టిఫికెట్ తీసుకుని రావాలని ఒక ప్రకటనలో తెలియజేశారు.

# 9న తెహారికె ఫైజానే ఉమర్ ఫారుక్ ప్రథమ వార్షిక మహిళా సున్ని ఇజ్ తెమా

అనంతపురం ఓల్డ్‌టౌన్, జూన్ 6 ప్రభాతవార్త

ఈ నెల 9వతేదీ ఆదివారం గుత్తిరోడ్డులోని రాణినగర్‌లో వున్న బహామీ బైతుల్ మాల్ షాదీ మహల్‌లో తెహారిక్ ఫైజానే ఉమర్ ఫారుక్ నిర్వహించు ప్రథమ వార్షిక మహిళల సున్ని ఇజ్ తెమా ఉదయం 10 నుండి మధ్యాహ్నాం 2 గంటల వరకు జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు. ఈ ఇజ్ తెమాలో ప్రసంగించడానికి మహిళా ముఅల్లిమాలు ముఖ్యఅతిథులుగా వచ్చేస్తారన్నారు. మధ్యాహ్నాం భోజన సదుపాయం ఏర్పాటు చేయడం జరుగుతుం దన్నారు. కావునా ప్రతి ఒక్క ముస్లిం సోదరీమణులు పాల్గొని ఈ కార్యక్ర మాన్ని జయప్రదం చేయాలని తెహారీక్ అధ్యక్షులు హాజరత్ హసన్ రజాఖాద్రీ కోరారు. ఈ కార్యక్రమంలో మస్జిద్ ముతవల్లి ఫరీదుద్దీన్, సెక్రటరీ పర్వీష్, ట్రెజరర్ షబ్బీర్‌అహమ్మద్, హాబీబ్, డాక్టర్ షఫి, ఆరీఫ్, అబ్దుల్ సమీ, చాంద్‌బాష, మహబూబ్‌బాష, హుస్సేన్, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# పరిషత్ ఎన్నికల ఓట్ల లెక్కింపు ప్రారంభం

## - ముందంజలో బీజేపీ అభ్యర్థి



ఈశాన్య పట్టభద్రుల క్షేత్రంలో ఓట్లు లెక్కిస్తున్న ఎన్నికల సిబ్బంది

బళ్లారి, జూన్06, ప్రభాతవార్త; ఈశాన్య పట్ట భద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు ఈనెల 3వ తేదీన జరగగా ఓట్ల లెక్కింపు కార్యం నగరంలోని కళాశాలలో కౌంటింగ్ కేంద్రం లో ఓట్ల లెక్కింపు కార్యం గురు వారంనాడు జరిగింది. బ్యాలెట్ పత్రాలు క్రమబద్ధీకరణ చేసి అనంతరం ఎన్నికల సిబ్బంది ఓట్ల లెక్కింపును చేపట్టారు. అర్ధరాత్రి సమయం వరకు లెక్కింపు కార్యం జరగనుంది. మొదటి రౌండ్ ముగిసే సమయానికి బీజేపీ అభ్యర్థి అమరనాథ్ 4521 ఓట్లు పొంది ముందంజలో ఉన్నట్లు సమాచారం. సమీప ప్రత్యర్థి కాంగ్రెస్ అభ్యర్థి చంద్రశేఖర్ పాటిల్ 4,215 ఓట్లు పొందగా, స్వతంత్ర్య అభ్యర్థిగా బరిలో ఉన్న ఎన్.ప్రతాప్‌రెడ్డి 3737 ఓట్లు పొందారు. 1585 ఓట్లు తిరస్కృతమయ్యాయి. అందిన సమాచారం మేరకు 13990 ఓట్ల లెక్కింపు జరిగింది. లెక్కింపు కార్యం ఇంకా కొనసాగుతున్నది. బీజేపీ అభ్యర్థి అమరనాథ్ 306 ఓట్ల ఆధిక్యతతో ఉన్నట్లు సమాచారం.

# మహర్షి వాల్మీకి అభివృద్ధి సంస్థ నిధుల మళ్లింపు కేసులో

## - జిల్లా మంత్రి బి.నాగేంద్ర రాజీనామా - బళ్లారి కాంగ్రెస్ కార్యకర్తల్లో ఆందోళన

బళ్లారి, జూన్06, ప్రభాతవార్త; మహర్షి వాల్మీకి అభివృద్ధి కార్పొరేషన్‌కు చెందిన రూ.187 కోట్ల నిధుల అక్రమ మళ్లింపు కేసులో ప్రతిపక్ష పార్టీ బీజేపీ రాజీనామాకు పట్టుబట్టడంతో గురువారం రాష్ట్ర ఎస్టీవర్గాల సంక్షేమశాఖ మంత్రి, జిల్లా ఇన్‌చార్జి మంత్రి బి.నాగేంద్ర రాజీనామా చేశారు. గురువారం రాత్రి 7 గంటల సమయంలో తన రాజీనామా లేఖను ముఖ్యమంత్రి సిద్ధరామయ్యను కలిసి తన రాజీనామా లేఖను అందజేశారు. ఈ సందర్భ ంలో డీసీఎం డి.కె.శివకుమార్, మంత్రి జమీర్‌అహ్మద్‌ఖాన్‌లు ఉన్నారు. దీనికి ముందు మంత్రి నాగేంద్ర సాయంత్రం 4 గంటల సమయంలో విధాన సౌధలోని తన శాఖ కార్యాలయంలో పత్రికాగోష్టిలో మాట్లాడుతూ మహర్షి వాల్మీకి అభివృద్ధి సంస్థ నిధుల మళ్లింపు ఘటనలో తన పాత్ర ఏమీలేదని, సంస్థ ఉద్యోగి చంద్రశేఖరన్ ఆత్మహత్య డెత్ నోట్‌లో పేర్కొన్న అంశాలు, వ్యక్తుల పేర్లు ఉండడంతో ప్రభుత్వం ఎస్ఐటీ విచారణకు ఆదేశించింది.

ఈ సందర్భంలో బీజేపీ వారు తన రాజీనా మాకు పట్టుబడుతుండడంతో నైతిక బాధ్యత వహించి మంత్రి పదవికి రాజీనామా చేస్తున్నట్లు తెలిపారు. తాను ఎటువంటి విచారణకైనా సిద్ధమని తెలిపిన ఆయన, సదరు కేసును సీబీఐ దర్యాప్తు పరిధిలోకి వస్తుండడంతో వారి విచారణకు తనకు పిలుపు రావొచ్చని, మంత్రి హోదాలో ఉంటే విచారణ సమయంలో ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉన్నందున తాను స్వచ్ఛందంగా రాజీనామా చేస్తున్నట్లు, రాజీనామా చేయమని ముఖ్యమంత్రి సృష్టించలేదని, తనపై ప్రత్యక్షంగా ఎటువంటి ఆరోపణలు లేవని, చంద్రశేఖరన్ డెత్ నోట్‌లో తన పేరు ప్రస్తావన చేయలేదని, సంబంధితశాఖకు మంత్రిగా ఉన్నందున తప్పనిసరి పరిస్థితిలో తనకు తెలియకుండా నిధుల మళ్లింపు అక్రమంగా జరగడం ఆందోళన కలిగించిందన్నారు. ఈ దిశలో కేసు దర్యాప్తు ఎస్ఐటీ, సీబీఐల విచారణకు తనకు పిలుపు వచ్చే సంకేతాలు ఉండడంతో తాను మంత్రి పదవికి రాజీనామా చేసినట్లు పేర్కొన్నారు. మచ్చలేని నాయకుడిగా తన రాజకీయ జీవితాన్ని ప్రారంభించినట్లు నేటికీ సదరుశాఖలో ఉత్తమరీతిలో మంత్రి హోదాలో ఉన్నట్లు ముఖ్యమంత్రి సైతం తన పనితీరును మెచ్చుకున్నట్లు, బళ్లారి లోక్‌సభ క్షేత్రం ఎన్నికల్లో ఇన్‌చార్జిగా రెండు నెలలపాటు తిష్టవేసి కాంగ్రెస్ అభ్యర్థి తుకారామ్‌ను భారీ మెజార్టీతో గెలిపించినట్లు చెప్పారు. ఎన్నికల సమయంలో తాను బళ్లారి జిల్లాలో ఎక్కువ రోజులు గడిపినట్లు తెలిపిన ఆయన తన శాఖ పరిధిలో ఎన్నికల కోడ్ జారీలో ఉన్నందున కార్యకలాపాలకు దూరంగా ఉన్నట్లు ఈ సమయంలో మహర్షి వాల్మీకి అభివృద్ధి సంస్థ కార్యాలయం ఖాతా నుంచి భారీగా నిధులు వివిధ ఖాతాలకు సంస్థ ఉద్యో గులు, ఇతరులు మళ్లిం చారని, ఇందులో తన ప్రమేయం ఏమీలేదని, త్వరలో దీనిని నిరూపిస్తానని, అందుకే తాను ముందుగా రాజీనామా చేసినట్లు వివరించారు.

**- జిల్లా కాంగ్రెస్ కార్యకర్తల్లో ఆందోళన**

మంత్రి నాగేంద్ర రాజీనామా చేసిన సమాచారం తెలిసిన వెంటనే బళ్లారి నగరంలో, నాగేంద్ర సొంత నియోజకవర్గం బళ్లారి రూరల్ క్షేత్రంలో అభిమానులు, పార్టీ కార్యకర్తలు ఆందోళనకు గురయ్యారు. అనేకమంది కార్యకర్తలు నాగేంద్ర నివాసం వద్దకు చేరుకుని రాజీనామాకు గల కారణాలపై చర్చించుకుంటుండడం కనిపించింది. నిన్న మొన్నటి వరకు కార్యకర్తలతో సరదాగా గడిపి ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి తుకారామ్ గెలుపుకు శక్తివంచన లేకుండా శ్రమించిన తమ నాయకుడు నాగేంద్ర హఠాత్తుగా రాజీనామా చేయడం తమకెంతో బాధ కలిగించిందని కార్యకర్తలు మీడియా ప్రతినిధులతో చెప్పడం కనిపించింది. తమ నాయకుడు ప్రస్తుతం రాజీనామా చేసినా నిష్కలంక వ్యక్తిగా సదరు కేసు నుంచి బయటపడతారని, తిరిగి మంత్రిగా జిల్లాలోకి అడుగుపెడతారని విశ్వాసం వ్యక్తం చేశారు.



తన రాజీనామా లేఖను ముఖ్యమంత్రి సిద్ధరామయ్యకు అందజేస్తున్న జిల్లా మంత్రి నాగేంద్ర. చిత్రంలో డీసీఎం శివకుమార్, మంత్రి జమీర్‌అహ్మద్‌ఖాన్‌లు ఉన్నారు.



మంత్రి నాగేంద్ర